నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 255 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 4 బుధవారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## బెంగళూరు హైవే విస్తరణకు అడ్డంకులు తొలగేదెన్నడు....?

**హైవే విస్తరణకు అడ్డంకిగా మారిన మతపరమైన కట్టడాలు**

**విస్తరణకు అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగించాలని ప్రజల డిమాండ్**







రాజేంద్రనగర్, డిసెంబర్ 3(నగరనిజం ప్రతినిధి): శంషాబాద్ మీదుగా హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణకు అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. జాతీయ రహదారి విస్తరణకు ఇరువైపులా ఉన్న మతపరమైన కట్టడాలు, వివిధ వర్గాలకు చెందిన ప్రార్ధనా మందిరాలు అడ్డుగోడగా మారాయి. దీంతో హైదరాబాద్ - బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ పనులు ఒక అడుగు ముందుకు... రెండడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. మరోవైపు శంషాబాద్ తో పాటు తొండుపల్లి వద్ద జాతీయ రహదారి విస్తరణకు అడ్డుగా ఉన్న మతపరమైన కట్టడాలను వెంటనే తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా నుండి శంషాబాద్ మీదుగా గల హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ పనులకు మూడేళ్ల క్రితం అంకురార్పణ జరిగింది. జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టి మూడేళ్లు దాటుతున్నా పనులు ఇప్పటివరకు పూర్తికాలేదు. గగన్ పహాడ్ నుండి మొదలుకొని సాతంరాయి, సిద్ధాంతి చౌరస్తా, తొండుపల్లి,ఘాన్సిమియా గూడ, పాల్మాకుల్ ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా వివిధ వర్గాలకు చెందిన మతపరమైన కట్టడాలతో పాటు ప్రార్ధనా మందిరాలు ఉన్నాయి. దీంతో బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ పనులకు అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి.15 ఏళ్ల క్రితం శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు ముందు హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ అంతగా లేదు. అయితే హైదరాబాదు లోని బేగంపేట విమానాశ్రయాన్ని శంషాబాద్ కు తరలించాక హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ పద్మ వ్యూహాన్ని తలపిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. అయితే విస్తరణ పనులు మొదలుపెట్టి మూడేళ్లు దాటుతున్నా నేటి వరకు విస్తరణ పనులు పూర్తి కాలేదు. ఇందుకు జాతీయ రహదారికి ఇరువైపులా నెలకొన్న మతపరమైన కట్టడాలు, ప్రార్ధన మందిరాల సమస్య ప్రధాన కారణం. మతపరమైన కట్టడాలు కావడంతో విస్తరణ పనులు చేపట్టిన నేషనల్ హైవే పార్టీ అధికారులు మాకెందుకొచ్చిన గొడవ అన్నట్లుగా తూతూ మంత్రంగా విస్తరణ పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు మూటకట్టుకుంటున్నారు. ప్రధానంగా సిద్ధాంతి చివరస్తా, తొండుపల్లి చౌరస్తాల వద్ద ఈ మతపరమైన కట్టడాల సమస్య అధికంగా ఉంది. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న మతపరమైన కట్టడాల జోలికి పోకుండా ప్రజలు ఎలా పోతే మాకేంటి అన్న చందంగా అధికారులు విస్తరణ పనులు చేపడుతూ ముందుకు కదులుతున్నారు.

**ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కృషి ఫలించేనా...?**

శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతి చౌరస్తాతో పాటు తొండుపల్లి చౌరస్తా వద్ద జాతీయ రహదారి విస్తరణకు అడ్డుగా మారిన మతపరమైన కట్టడాల తొలగింపు కోసం స్థానిక చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలు ఎప్పటికీ పలుస్తాయోనని స్థానిక ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల శంషాబాద్, తొండుపల్లి ప్రాంతాలను సందర్శించిన ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి... జాతీయ రహదారి విస్తరణకు అడ్డుగా మారిన మతపరమైన కట్టడాల తొలగింపు విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చర్చిస్తానని, అవసరమైతే ఈ అంశాన్ని పార్లమెంట్ లో లేవనెత్తుతానని విశ్వేశ్వర్ రెడ్డి ప్రకటించారు. కానీ పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా తయారైంది. ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకొని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణకు అడ్డంకి గా మారిన మతపరమైన కట్టడాలు, ప్రార్ధన మందిరాలను తొలగించాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మతపరమైన కట్టడాలను తొలగించాల్సిందే - బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్-

**అధికారులు అందరి మనోభావాలను గౌరవించాలని పరమేష్ గౌడ్ డిమాండ్**





రాజేంద్రనగర్, డిసెంబర్ 3(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి, సిద్ధాంతి చౌరస్తాల వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణకు అడ్డుగా తయారైన మతపరమైన కట్టడాలను వెంటనే తొలగించాలని బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మతపరమైన కట్టడాల కారణంగా రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదని, తద్వారా రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎందరో మృత్యువాత పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి తో పాటు సిద్ధాంతి చౌరస్తా, సాతంరాయి, గగన్ పహాడ్ ప్రాంతాల్లో రోడ్డును అనుకొని ఉన్న మతపరమైన కట్టడాల వల్ల మూడేళ్లుగా రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావడంలేదని పరమేష్ గౌడ్ వాపోయారు. తొండుపల్లి చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ పూర్తి కాకపోవడంతో తలచు రోడ్డు ప్రమాదాలు సంభవించి అమాయకులు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతపరమైన కట్టడాల కారణంగా తొడుపల్లి వద్ద అవసరమైన చోట కాకుండా అవసరం లేని చోట నుండి ఫ్లైఓవర్ నిర్మించారని, దీంతో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిని దాటడానికి ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని పరమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా సిద్ధాంతి చౌరస్తా వద్ద ఇదే తరహాలో మతపరమైన కట్టడాల వల్ల జాతీయ రహదారి విస్తరణ పనులు అర్ధాతరంగా నిలిచిపోయాయని ఆయన వెల్లడించారు. దీనికి కారణంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు సిద్ధాంతి చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ చేపట్టకపోవడంతో రోడ్డు దాటుతూ ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ చేపట్టని కారణంగా ఇక్కడ రెండు గ్రామాల మధ్యన రాకపోకలు బంద్ అయ్యాయని పరమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సిద్ధాంతి బస్తీలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియల కోసం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిని దాటేందుకు ప్రజలు ప్రాణాలను అరచేతి లో పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఈ నేపథ్యంలో తొండుపల్లి తో పాటు సిద్ధాంతి, సాతంరాయి ప్రాంతాల్లోరోడ్డును ఆనుకొని ఉన్న మతపరమైన కట్టడాలను తక్షణమే తొలగించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తొండుపల్లి, సిద్ధాంతి చౌరస్తాల వద్ద ఫ్లై ఓవర్లను విస్తరించాలని పరమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## దివ్యాంగుల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

**మండల మాజీ అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్**



నారాయణపేట,డిసెంబర్ 3, (నగరనిజం):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలో ఉన్న వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని మండల వికలాంగుల సంఘం మాజీ అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం అసంతృప్తిగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం దివ్యాంగులకు ధన్వాడ మండలంలోని దివ్యాంగులందరికీ ఆట పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతు లు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. మంగళవారం ధన్వాడ లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గత ప్రభుత్వం మా దివ్యాంగ సోదరులకు సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు . ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వము మా దివ్యంగుల దినోత్సవం లో దివ్యాంగుల దినం పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేయలేదని ఈ సంవత్సర దివ్యాంగుల వేడుకలు అసంతృప్తిగా జరుపుకోవడం జరిగినదని మాజీ అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్ తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## మన్సురాబాద్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో నిత్య అన్నదాన సమర్పణ

**మంగళవారం నాడు అన్నదాత ప్రభులు జి. గౌతమ్‌రెడ్డి**

**దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు**



మన్సురాబాద్ /నగరనిజం: మన్సురాబాద్అయ్యప్ప స్వామి దేవాలయంలోప్రసన్న ప్రియఅయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య అన్నదాన సమర్పణలో భాగంగా మంగళవారం నాడు అన్నదాత ప్రభులు జి.గౌతమ్‌రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... అయ్యప్ప భక్తులకు ఈ అన్నదాన సమర్పణ చేయడానికి మాకు చాలా సంతోషంగా ఉందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.


## నౌక దళ దినోత్సవ శుభాకాంక్షలు






# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గ ప్రసాద్.**



జవహర్ నగర్ నగర నిజం న్యూస్ డిసెంబర్ 3 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్.అంబేద్కర్ నగర్ ఎన్టీఆర్ కాలనీలో స్థానిక స్థానిక దివ్యంగుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి, దివ్యాంగుల సమక్షంలో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 6000 పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, ఖాళీగా ఉన్న బ్యాక్ లాంగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేస్తామని మాట మార్చారని తెలిపారు,వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థంగా అమలు చేయడంతో పాటు,మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను వేరు చేసి ప్రత్యేకంగా కొనసాగించాలని చెప్పి నప్పటికీ ఇంతవరకు చేయడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీల్లో ఒకటి నెరవేర్చలేక పోవడం దివ్యంగుల పట్ల పక్షపాత ధరణి ప్రదర్శిస్తున్నట్లేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకురాలు పెరిక సునీత, దప్పు శీను, ధనరాజ్,మహేష్,రమేష్ ,అంకిత, సిద్ధమ్మ, వెంకటేష్, జకరయ్య, సమ్మయ్య, వితంతు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల తనిఖీ చేసిన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ శ్రీ చార్కొండ వెంకటేష్



నారాయణపేట,డిసెంబర్ 3, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని జాజాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ శ్రీ చార్కొండ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థి సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల్లో కలిసి భోజనం చేయడం జరిగింది విద్యార్థులకు మెన్ ప్రకారము రుచికరమైనటువంటి భోజనము చేయాలని తెలియజేశారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు తెలియజేయడం జరిగింది విద్యార్థి యొక్క సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ...పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణులు కావాలని రోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని చేయడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి భారతి ఎస్ఓ శ్రీనివాస్ నారాయణపేట మండల తసిల్దార్ అమరేందర్ కృష్ణ ఉపాధ్యాయ బృందము నిర్మల నరసింహ శ్రీదేవి మంగళ రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

# తంగిడి పాఠశాలను పరిశీలించిన మక్తల్ ఎమ్మెల్యే

**బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తాం**



నారాయణపేట,డిసెంబర్ 3, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని క్రిష్ణ మండలంలోని తంగిడి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు రావడానికి వెళ్ళడానికి వీలుగా అనువైన సమయంలో బస్ ను నడిపించేలా చెయ్యాలని వినతి పత్రాన్ని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి గారికి అందించారు. విద్యార్థుల వినతిపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దీనిపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా తంగిడి గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ దక్కించుకున్న జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో

**చెన్నై వేదికగా 5వ సౌత్ ఈస్ట్ ఎయిర్ కార్గో కాంక్లేవ్ 2024 అవార్డుల ప్రధానోత్సవం**







రాజేంద్రనగర్, డిసెంబర్ 3(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జీఎంఆర్ ఎయిర్ కార్గో ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకుంది. చెన్నై వేదికగా జరిగిన 5వ సౌత్ ఈస్ట్ ఎయిర్ కార్గో కాంక్లేవ్ అండ్ 2024 అవార్డ్స్ (ఎస్ఈఏసీ 2024) లో హైదరాబాద్ జీఎంఆర్ ఎయిర్ కార్గో బంగారు పథకాన్ని సొంతం చేసుకుంది. జిఎంఆర్ హైదరాబాద్ ఏ కార్గో (జీఏసీ)కు టైం క్రిటికల్ లాజిస్టిక్స్ సొల్యూషన్ ప్రొవైడర్ ఆఫ్ ది ఇయర్ విభాగంలో ఈ మేరకు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. మరోవైపుప్రతిష్టాత్మక పురస్కారం దక్కించుకోవడం పట్ల ఎయిర్ పోర్ట్ సీఈవో ప్రదీప్ పాలికర్ ఆనందం వ్యక్తం చేశారు.జీహెచ్ఏసి లోని తమ సిబ్బంది సమిష్టి కృషి, అంకితభావం వల్లనే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించిందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎయిర్ కార్గో సేవల సామర్థ్యాన్ని మరింతగా పెంచడానికి కృషి చేస్తామని సీఈవో ప్రదీప్ పాణికర్ ప్రకటించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించడంతో పాటు ఎయిర్ కార్గో లో గణనీయమైన మౌలిక సదుపాయాల కల్పనలో జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో ముందంజలో ఉందని చెప్పారు.ఔషధాల ఎగుమతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మరోవైపుఎయిర్ కార్గోలో కమ్యూనిటీ సిస్టం ను ప్రవేశపెట్టడం ద్వారా తమ కార్యకలాపాలను క్రమబద్ధీకరించినట్లు వివరించారు. డిజిటలైజేషన్ మరియు ప్రాసెస్ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా జీహెచ్ సీ దిగుమతులలో మొదటి స్థానం మరియు కస్టమ్స్ విడుదల సమయాలలో ఎగుమతులలో రెండవ స్థానంలో కొనసాగుతున్నట్లు ప్రకటించారు.

# 9వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యురాలుగా పంజాల ప్రశాంతి రాజు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 9 వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యురాలుగా మాజీ ఎంపీటీసీ పంజాల ప్రశాంతి రాజు నియామకమయ్యారు మంగళవారం గజ్వేల్ లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజాపాలన సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి గజ్వేల్ కోఆర్డినేటర్ పారిజాత నరసింహారెడ్డి, రమ గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి పంజాల ప్రశాంతి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాసరెడ్డి, పీర్లపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వహీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# పేట జిల్లావ్యాప్తంగా ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు




నారాయణపేట,డిసెంబర్ 3, ( నగర నిజం):రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరి ఏడాది కావస్తున్న సందర్భంగా ఈనెల 1 నుంచి ప్రారంభమైన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని నారాయణపేట, కోస్గి, మక్తల్ మున్సిపాలిటీ కేంద్రాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు 2కె రన్ తో పాటు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్ర మున్సిపాలిటీలో మంగళవారం ఉదయం 2కె రన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, కమిషనర్ సునీత జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు పట్టణ ప్రధాన రహదారి గుండా సత్యనారాయణ చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అలాగే మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు. సాయంత్రం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో అధికారులు ఉద్యోగులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.మక్తల్ మున్సిపాలిటీలోమక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని క్రీడామైదానం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల హాజరయ్యారు. అనంతరం మున్సిపాలిటీ కి నూతనంగా కొనుగోలు చేసిన ప్రోక్లేయిన్ ( జేసిబి) కి ఎమ్మెల్యే పూజలు చేశారు. అనంతరం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే, ట్రైని కలెక్టర్ ఘనంగా సన్మానించారు. మక్తల్ పట్టణానికి చెందిన మహిళా సంఘాలకు రూ.3.83 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కును ఎమ్మెల్యే, ట్రైనీ కలెక్టర్ అందజేశారు.కోస్గి మున్సిపాలిటీలోకోస్గి పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి శివాజీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు విద్యార్థులు, సిబ్బంది, నాయకులతో అభివృద్ధికి పాటుపడుతూ, పర్యావరణాన్ని కాపాడుతామని, చెత్తను ఆరు బయట వేయనని, సంవత్సరంలో 100 గంటలు పరిశుభ్రంగా ఉండేందుకు పర్యావరణానికి దోహదపడుతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పరిశుద్ధ కార్మికులు, సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం చైర్ పర్సన్ అన్నపూర్ణ హరి కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# 14న జాతీయ లోక్ అదాలత్



నారాయణపేట,డిసెంబర్ 3, ( నగర నిజం ):నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ మీటింగ్లో ఈ నెల 14నా శనివారం రోజున జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయ్యాలని నారాయణపేట జిల్లాలో ఉన్న 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న అన్నీ రకాల కేసులు, పోలీస్ అధికారులకు 6500 ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90 నుంచి 100% వరకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజలు 14న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం పొందాలని ఈ సందర్భంగా కక్షిదారులకు తెలిపారు. తదుపరి ఈ సందర్భంగా జిల్లా సబ్ డివిషనల్ పోలీస్ ఆఫీసర్ లింగయ్య గారు మాట్లాడుతూ డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90% వరకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు వీంధ్య నాయక్ , ఉమర్, బేగం, జాకీయ్య సుల్తానా మరియు డి.ఎస్.పి లింగయ్య, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కే లక్ష్మీపతి గౌడ్, నాగేశ్వరి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ బలప్ప, సురేష్ కుమార్, మెనూ శ్రీ మరియు డిఆర్ఓ రాంచందర్, పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో జూట్ బ్యాగ్స్ తయారీ శిక్షణ

**డిసెంబర్ 6 నుండి శిక్షణా తరగతులు ప్రారంభం**

**దరఖాస్తుల కోసం ఆహ్వానం**



రాజేంద్రనగర్, డిసెంబర్ 3(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో పాటు జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సౌజన్యంతో స్వర్ణ భారత్ ట్రస్ట్ ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తుందని వారు తెలిపారు.డిసెంబర్ 6వ తేదీ నుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని వారు పేర్కొన్నారు. మొత్తం 13 రోజులపాటు ఈ శిక్షణా తరగతులు కొనసాగుతాయని, ఇందుకోసం స్వర్ణ భారత్ ట్రస్ట్ ద్వారా అభ్యర్థులకు ఉచిత శిక్షణ, ఉచిత వసతి భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందని వారు వెల్లడించారు.19-45 ఏళ్ల వయసు ఉన్న అభ్యర్థులు ఇందుకోసం దరఖాస్తు చేసుకోవాలని, ఈ మేరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు తో పాటు మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయాలని స్వర్ణ భారత్ ట్రస్ట్ నిర్వాహకులు సూచించారు.

# పోలీస్ స్టేషన్కు వచ్చే, బాధితులు, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలి

**పేట సిఐ శివ శంకర్**



నారాయణపేట,డిసెంబర్ 3 (నగరనిజం):నారాయణపేట సర్కిల్ ఆఫీస్ పరిధిలో 13 మంది కానిస్టేబుల్స్ ను నారాయణపేట కి 05, రూరల్ పోలీస్ స్టేషన్ కి, 04, దామరగిద్దకు 04 ఇవ్వడం జరిగింది. వారితో ఈరోజు సీఐ శివశంకర్ మాట్లాడి విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వారికి న్యాయం జరుగుతుందని భరోసా, భద్రత కల్పించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా మాట్లాడాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధులు నిర్వర్తించాలని , స్టేషన్ రైటర్, టెక్ టీమ్, కోర్టు డ్యూటీ, సమన్స్, మెడికల్, బ్లూ కోట్స్, పెట్రో కార్, రిసెప్షన్, బిట్స్, బందో బస్తూ, పిటిషన్ ఎంక్వయిరీ తదితర విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ రాముడు, ట్రైనీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# యువత ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి



మొయినాబాద్,03(నగర నిజం):మండల పరిధిలోని సుంగల్ కట్టమైసమ్మ దేవాలయంలో ఆదివారం గ్రామానికి చెందిన మేకల మల్లేషాయాదవ్ అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారి అన్నదానం చేసిన మల్లేషాయాదవ్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భక్తిభావాన్ని పెంచుకోవాలన్నారు. భక్తిభావం పెరిగినప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు సీతారాంరెడ్డి, గౌతమ్రెడ్డి, యాదగిరియాదవ్, పాండుయాదవ్, జగన్, భావన్, సాయి, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జేబీ ఆర్ ఆర్కిటెక్చర్ కళాశాలలో క్లాస్ గ్రాండ్ వార్షిక స్పోర్ట్స్ ఎక్స్ట్రావాంజా నిర్వహించారు





మొయినాబాద్,03(నగర నిజం):విద్యార్థులు పట్టుదల, కృషి ఉంటే అనుకున్న దానికి సాధించేందుకు వెనుకాడరని గిన్నిస్ బుక్ మార్ష్ లార్జ్ ట్రైనర్ ప్రతిభ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అమ్డాపూర్ చౌరస్తాలో గల జేబీ ఆర్ ఆర్చర్ కళాశాలలో క్లాస్ గ్రాండ్ వార్షిక స్పోర్ట్స్ ఎక్స్ట్రావాంజాను నిర్వహించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు కళాశాల గ్రౌండ్ అంతర్జాతీయ స్థాయిలో క్రీడల పోటీలను ఎడ్యుకేషనల్ సోసైటీ ఆధ్వర్యంలో ఆర్కిటెక్చర్ విద్యార్థి సంఘంలో అథ్లెటిక్సజం స్ఫూర్తితో పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో వివిధ ఆర్కిటెక్చర్ కళాశాలల నుంచి సుమారు 750 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండోనేషనల్ బాక్సింగ్ వరల్డ్ ఛాంపియన్ బంగారు పతక విజేత ప్రతిభ పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి విద్యార్థులతో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాలలో క్రీడోత్సవాలను నిర్వహించడం ఇందులో అంతర్జాతీయంగా విద్యార్థులు పాల్గొనడం అభినంద నీయమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు పరిశోధనలు, క్రీడలు అన్ని రంగాల్లో పాలుపంచుకున్నప్పుడు విజ్ఞానవంతులుగా ఎదుగుతారని సూచించారు. పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధిస్తారని ఒకసారి ఓటమి తప్పిన మరోసారి విజయం సాధిస్తారని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడానికి దోహదపడుతుందన్నారు. స్నేహాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో సహకరిస్తాయన్నారు. పోటీతత్వంలో విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోని క్రీడోత్సావలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సునీల్కుమార్, కళాశాల కార్యదర్శి వంశీధర్, వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అత్యధిక నష్టపరిహారం చెల్లించాలి

**మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**



చౌటుప్పల్ డిసెంబర్ 3 (నగర నిజం) : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ త్రిబుల్ అర్ రోడ్డు భూ నిర్వాసితులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంతమంది పారిశ్రామికవేత్తలకు తలొగ్గి ఔటర్ రింగ్ రోడ్డుకు 28 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు ను ప్రతిపాదిస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల బాధలను ఏమాత్రం పట్టించుకోకుండా అదేవిధంగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నదని, దీనివల్ల విలువైన భూములు కోల్పోయి రైతులు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడిందని, అన్ని ప్రాంతాలలో ఉన్న విధంగానే 40 కిలోమీటర్ల దూరంకి రీజినల్ రింగ్ రోడ్డును పరిధి పెంచాలని, లేనిచో భూ నిర్వాసితులకు భూమికి భూమి అత్యధిక నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా భూ నిర్వహసితుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల దామోదర్ రెడ్డి, దోనూరు వీరారెడ్డి, దూడల బిక్షం గౌడ్, రమణ గోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కందగట్ల బిక్షపతి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఎశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఉడుగు వెంకటేశం గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, ఆలె చిరంజీవి, ఢిల్లీ మాధవరెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, కదారి ఐలయ్య, బాతరాజు వెంకటేశం, జాల వెంకటేశం, బుద్దా సురేష్, బండ శేఖర్, కానుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు




చౌటుప్పల్ డిసెంబర్ 3 (నగర నిజం) : చౌటుప్పల పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం కార్యాలయం నుండి జాతీయ రహదారిపై మున్సిపల్ అధికారులు పాలకవర్గ సభ్యులు పరిశుద్ధ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో మునుగోడు నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందంజలో ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళుతున్నది అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న శుభతరుణంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలను, ప్రభుత్వం తరపున అందినటువంటి రైతు రుణమాఫీ,రైతుబంధు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500,రూకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య భీమా కింద పది లక్షల రూపాయలను, త్వరలో ప్రవేశపెట్టబోయే ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ప్రవేశ పెట్టింది ఈ పథకాలు అన్నిటిని ఈ తొమ్మిది రోజులుగా ఒక్కొక్క రోజు ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించాలని వెన్ రెడ్డి రాజు అన్నారు. మున్సిపల్ కార్మికులకు రేడియం జాకెట్స్,బ్లౌజులు, మఫ్లవర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్,పాలక వర్గం సభ్యులు వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కౌన్సిలర్స్ ఎండీ బాబా షరీఫ్, ఆలె నాగరాజు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బొడిగెబాలకృష్ణ,కామిశెట్టి భాస్కర్, మరియు కంచరకుంట్ల రాంరెడ్డి పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

**మహిళా సంఘాలకు కోటి రూపాయల డ్వాక్రా రుణాలు పంపిణీ**

**వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ప్రతిమా సింగ్**





రాజేంద్రనగర్, డిసెంబర్ 3(నగరనిజం ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదికాలం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలు సారంగా రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీలో ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నాడు మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉదయం ఏడు గంటలకు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్ నుండి ఎయిర్పోర్ట్ వంతెన వరకు 2 కె రన్ నిర్వహించారు. అనంతరం చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, కమీషనర్ సుమన్ రావు తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్పీలు, నగర దీపికల తో పాటు శంషాబాద్ మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కలిసి పాత మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళా మండలి ఆవరణలో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ కార్మికులను ఎంపిక చేసి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, కమీషనర్ సుమన్ రావు చేతుల మీదుగా వారికి పౌర సన్మానం నిర్వహించారు.అదేవిధంగా కార్మికులకు పీపీఈ కిట్లు పంపిణీ చేశారు.

**మహిళా సంఘాలకు కోటి రూపాయల రుణాలు పంపిణీ**

ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు ఆదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వం ద్వారా మంజూరైన కోటి రూపాయల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ మేరకు మహిళా శక్తి సంఘాలు ప్రదర్శించిన స్టాల్స్ ను అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య తో పాటు నగర దీపికలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్ లైన్ విధానం

**ఈ విధానాన్ని ప్రారంభించిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**



**హైదరాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం న్యూ స్): భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్ లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన ఈ విధానాన్ని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు.రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ కు ఎంఎన్ సి కంపెనీలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే 'బిల్డ్ నౌ' అనే యాప్ ను అందుబాటులోకి తెచ్చినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.**

# ఇంకా చలామణిలో రూ.6,839 కోట్ల విలువైన రూ.2000 నోట్లు

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడి**



న్యూ ఢిల్లీ డిసెంబర్ 3 (నగర నిజం న్యూస్ ) ఇంకా రూ.6,839 కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. నాటి నుంచి నవంబర్‌లో వ్యాపారం ముగిసే సమయానికి చలామణి నుంచి దాదాపు 98.08 శాతం మేర రూ.2వేల నోట్లు తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయని తెలిపింది. ప్రస్తుతం రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయని, అవి రావాల్సి ఉందని స్పష్టం చేసింది.కాగా, 2023 మే 19న చలామణి నుంచి రూ.2,000 నోట్లను ఉపసంహరించు కుంటున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. నాడు చలామణిలో ఉన్న ఈ నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇదిలావుంటే నిరుడు అక్టోబర్ 7దాకా దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో రూ.2,000 నోట్ల మార్పిడి జరిగింది. ఆ తర్వాత నుంచి హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రమే ఈ మార్పిడికి వీలుంది.అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీఐ శాఖల్లో రూ.2వేల నోట్లు మార్చుకోవచ్చు. కాగా, కేంద్ర ప్రభుత్వం నవంబర్ 2016లో రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు చలమాణిలో ఉన్న రూ. 1,000, రూ.500 నోట్లను రద్దు చేసి రూ.2వేల నోట్లను చలామణిలోకి తెచ్చింది.

# ఉత్తమ ఉపాధ్యాయుడు బండారుపల్లి రామచంద్రరావుకు సాహితీ జిగీష ఘన సన్మానం

# పౌరాణిక క్విజ్ పోటీలలో గెలుపొందిన బాలబాలికలలు బహుమతుల ప్రదానం



హైదరాబాద్ డిసెంబర్ 3 ( నగరనిజం న్యూస్ )బీసాహితీజిగీష సంస్థ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఆధ్యాత్మిక కవి బండారుపల్లి రామచంద్రరావుకు 'ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని' అందించి ఘనంగా సత్కరించింది. భారత తొలి ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జిగీష సాహితీ సాంస్కృతిక సంస్థ ఆద్వర్యం లో భావితరాలకు పురాణాలు, ఇతిహాసాలు తెలియజే పౌరాణిక క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా త్యాగరాయగానసభ లో క్విజ్ పోటీల్లో గెలుపొందిన బాలబాలిలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ క్విజ్ పోటీల్లో 300మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా. వ్యాఖ్యాన కళాప్రవీణ, కవి పెద్దూరి వెంకటదాసు హాజరై బాలలను అభినందించారు. బాల్యంలో తాను ఎన్టీఆర్ అభిమానిని అని పేర్కొన్నారు. వానవీరశూర కర్ణచిత్రంలో ఎన్టీఆర్ అలపించిన పద్యాలను సమ్మోహనంగా పాడి నిన్పించారు. క్రమశిక్షణ, ఏకాగ్రత, భక్తితో విద్యార్థులు ఉన్నత విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. సాహితీజిగీష వ్యవస్థాపకులు డా. పులిగడ్డ విజయలక్ష్మి, లలితవాణి మానస కవి రఘుశ్రీ సభను నిర్వహించారు. బండారుపల్లి ఉపాధ్యాయుడిగా సాదించిన విజయాలను, కీర్తిని, నిబద్ధత, ఆధ్యాత్మికత, సహృదయత, కుటుంబజీవనంలో విలువలు, సంస్థ నిర్వహణ తదితర బహుముఖ ప్రజ్ఞను కనబరుస్తున్న బండారుపల్లిని వారు కీర్తించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గాంధీభవన్‌లో ప్రజా విజయోత్సవ సంబరాలు

**రేవంత్ రెడ్డికీ అండగా ఉందామని మెట్టు సాయి కుమార్ పిలుపు**




హైదరాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం ) కాంగ్రెస్ పార్టీ పాలనకు నేటి తో ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఘనంగా ప్రజా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ నేటికీ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి ఏడాది పూర్తి అని,నియంత పాలన నుండి ప్రజా పాలనకు వచ్చిన రోజు అన్నారు.ప్రజలు ప్రజా పాలనను ఆమోదించిన రోజు అన్నారు.నిరుద్యోగులను, అమరవీరుల కుటుంబాలను, ప్రజా సంఘాలను హక్కున చేర్చుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ..దశబ్ద కాలం పాటు అణిచివేయబడిన ప్రజాసంఘాలకు స్వేచ్ఛ కల్పించిన రోజు....ఈ రోజును తెలంగాణ ప్రజలు మరచిపోలేని రోజు....ఈ రాష్టం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి కీ అండగా ఉందామని పిలుపు నిచ్చారు....కులగణన ఈ దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రము లో మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంటుందన్న ధీమా వ్యక్తం చేసారు.

# ఏబివిపి ఎస్వీఐటి కాలేజీ ప్రెసిడెంట్‌గా రుద్రాంగి నిఖిల్




హైదరాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం న్యూస్ )అఖిల భారత విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్ సికింద్రాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ప్యారడైస్ టౌన్ లోని స్వామి వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజ్ కాలేజీ కమిటీ ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ కమిటీలో ఉన్న విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలేజీలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండాలని సూచించారు. కాలేజీ ప్రెసిడెంట్ గా నియమితులైన రుద్రాంగి నిఖిల్ మాట్లాడుతూ ఏబీవీపీ లో తనవంతుగా చేసిన కృషిని, వివిధ కార్యక్రమాలను గుర్తించి ప్రెసిడెంట్ గా బాధ్యతలు ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు... పెరిగిన బాధ్యతకు అనుగుణంగా ఏబీవీపీ కార్యక్రమాలను కాలేజీలో మరింత ముందుకు తీసుకెళ్తానని రుద్రంగి నిఖిల్ తెలిపారు.

# ఛత్ పూజ ఇన్ఛార్జ్‌లను ఘననగా సన్మానించిన జన సేవా సంఘ్ స్టీరింగ్ కమిటీ





హైదరాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం న్యూస్ )గతనెల హైదరాబాద్ నగరం తోపాటు సరిహద్దు ప్రాంతాల్లోని సుమారు 30 ఘాట్లలో నిర్వహించిన ఛత్ పూజ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన ఛత్ పూజ ఇన్ఛార్జ్ లతోపాటు ,కార్యకర్తలను జన సేవా సంఘ్ స్టీరింగ్ కమిటీ ఘన సన్మానించింది. ఈ సందర్భంగా జన్ సేవా సంఘం అధ్యక్షుడు ఆర్ పి సింగ్ మాట్లాడుతూ సంస్థ యొక్క ప్రేరణ మూలం, వి. కె. సింగ్, మాజీ జైళ్ల శాఖా డీ జి మరియు సెంట్రల్ కమిటీ నాయకత్వంలో, ఘాట్ ఇన్చార్జ్ మరియు నిర్వాహకులందరూ తమ సమర్థత, శ్రద్ధ, అంకితభావం మరియు పూర్తి అంకితభావంతో కష్టపడి పనిచేశారని కొనియాడారు. ఛత్ మహా పండుగ యొక్క గొప్ప పండుగను జరుపుకోవడానికి, ఛత్ పూజతో సంబంధం ఉన్న కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు చాలా సంతోషంగా మరియు గర్వపడుతున్నారు. ఈ పండుగను చిరస్మరణీయంగా మార్చేందుకు మహేశ్వరి కాంప్లెక్స్ సంస్థ ద్వారా సన్మాన కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. ఇందులో సెంట్రల్ కమిటీ, సంఘ్ స్టీరింగ్ కమిటీ, ఛత్ పూజ ఇన్ఛార్జ్ మరియు సంబంధిత కార్యకర్తలందరినీ సన్మానించారు. ఈ వేడుకలో, హాజరైన కార్మికులందరూ తమ ఉత్సాహంతో మరియు అద్భుతమైన ధైర్యం మరియు అంకితభావంతో పనిచేసినందుకు చాలా ప్రశంసించారు ఈ సన్మాన కార్యక్రమంలో జన్ సేవా సంఘం అధ్యక్షుడు ఆర్ పి సింగ్, ఉపాధ్యక్షుడు గోవింద్ తివారీ, ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే, కోశాధికారి బీనిత్ సింగ్, స్టీరింగ్ కమిటీ కన్వీనర్ మదన్ లాల్ రావల్, వి.డి.చౌబే, కె డి చౌబే, రాధే శ్యామ్ రాయ్ యాదవ్, ఎం. డి మునవ్వర్, ఎస్ పి సింగ్, సంజయ్ కుమార్ భగత్, దినేష్ చందన్, నారాయణ ఓఝా, నరేందర్ ప్రసాద్, రాజేష్ యాదవ్, సుబోధ్ కుమార్ సింగ్, బిపిన్ పాస్వాన్, దీపక్, ప్రిన్స్ కుమార్ భగత్, జయ్ ప్రకాష్, రుదల్ సాహనీ, రాజేందర్ సింగ్, శ్యామ్ రామా, రాకేష్ కుమార్, దీపక్ కుమార్, నందలాల్, కిషన్, రాజ్ కుమార్, దినేష్ చౌబే, సౌరభ్ తివారీ, రాహుల్ చౌబే, రాంశజన్, రాజేష్ శర్మ, వినోద్ కుమార్ జాయస్వాల్, సంతోష్ గుప్తా, దేవనాథ్ యాదవ్ హాజరయ్యారు.

# తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులకు 5% రిజర్వేషన్



**-టీజేఎస్ ఖమ్మం జిల్లా యూత్ కన్వీనర్ ఖమ్మం భట్టు రాజేందర్ విజ్ఞప్తి పరిశీలిస్తామన్న మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఖమ్మం (నగర నిజం ప్రతినిది)తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులకు విద్యా ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని టీజేఎస్ ఖమ్మం జిల్లా యూత్ కన్వీనర్ భట్టు రాజేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.నిన్న హైదరాబాదులో జరిగిన యూత్ డే లో మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకుపోగా మంత్రి జూపల్లి తీర్మానం ప్రవేశపెట్టి సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి నిర్ణయం తీసుకొని తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టు రాజేందర్ మంత్రి జూపల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

# చేగుర్ రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్ కుమారుడు యం రాజేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ఎం రాజేష్ గౌడ్, పుట్టినరోజు సందర్భంగా సన్మానించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 3 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో చేగుర్ రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్ కుమారుడు ఎం రాజేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానం చేసిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, నందిగా మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహా యాదవ్, వెంకమ్మగూడ తాజా మాజీ వార్డ్ నెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల వేణుగోపాల్, బుగ్గోని గూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాలయ్య, పబ్బే నరేందర్ , సోలిపేట్ శ్రీనివాస్ గౌడ్, బియ్యని శ్రీనివాస్ గౌడ్, బుయ్యని చందు గౌడ్, గడియ శ్రీకాంత్ గౌడ్, ఏ నరేష్, వెంకట్ చారి, అన్నారం మహేష్ గౌడ్, ఎం కిరణ్ గౌడ్, ఎం ప్రణవ్ గౌడ్, ఆర్ నితిన్ గౌడ్, ఎండి అనాజ్, నందు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వం ఎన్నికై నేటితో ఏడాది పూర్తి

**ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు**
**పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**



నారాయణపేట,డిసెంబర్ 3,( నగర నిజం):తెలంగాణ రాష్టంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు జై కొట్టి నేటితో సరిగ్గా ఏడాది పూర్తయిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా ప్రయాసంక్షేమాన్ని కొనసాగిస్తున్న సీఎం రేవంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్టంలో ప్రజా రంజక పాలన ప్రారంభమై ఏడాది పూర్తవుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని హామీలు నెరవేరుస్తూ దేశంలోనే కేవలం ఏడాది కాలంలో 50 వేల కోట్లకు పైగా రైతులకు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిలో ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. దీంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల మార్గదర్శకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇతర మంత్రుల నేతృత్వంలో ప్రజలకు అందించబడ్డాయని అన్నారు రాబోయే నాలుగేళ్లు సైతం ఇదే తరహాలో ప్రజాకర్షణ పథకాలను అమలు చేసి తెలంగాణ ప్రజల అభిమానాన్ని చురకొంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజల సైతం కాంగ్రెస్ పార్టీకి అన్ని రకాలుగా అండగా నిలవాలని రాబోయే ఎన్నికల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మరోసారి కాంగ్రెస్కు అండగా నిలవాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఉచిత విద్యను అందించాలి



వికారాబాద్ మండలం, డిసెంబర్ 3(నగర నిజం) : బీసీ ఎస్సీ ఎస్టీ పేదప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్యనీ అందించాలని, అత్యధికమైన స్కూల్ కాలేజెస్ నిర్మించాలినీ,ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలినీ, ఆధునిక హాస్పిటల్స్ కట్టించాలినీ,ప్రజలందరికీ చేసుకోవడానికి వారి వారి అర్హతను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలినీ,అర్హులైన వారందరికీ సౌకర్యంతో ఒక ఒక్క ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలినీ, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదులు నిర్మించి ఇవ్వాలినీ ధర్మ సమాజ్ పార్టీ జేఏసీ వికారాబాద్ జిల్లా డిమాండ్ చేశారు.



**నారాయణపేట, డిసెంబర్ 3,( నగర నిజం):నారాయణపేట జిల్లా రోడ్డు రవాణా శాఖ కార్యాలయానికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మంగళవారం సందర్శించారు. వాహనాల రిజిస్ట్రేషన్ పై అధికారులను అడిగి తెలుసుకున్నారు.**

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం







హైద్రాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం)వికలాంగుల సంక్షేమ , సహకార శాఖఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవము వేడుకలు మంగళవారం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళ, శిశు సంక్షేమ శాఖ పంచాయితి రాజ్ శాఖ మంత్రి వర్యులు గౌరవ నీయులు సీతక్క వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య గార్లు పాల్గొని ప్రసంగించారు సీతక్క మాట్లాడుతూ...ప్రపంచంలో ఉన్న వికలాంగులు అందరు డిసింబర్ 3 నీ పండుగ రోజు లా జరుపుకోవడం చారిత్రక అంశం అన్నారు వైకల్యం తో బాధపడకుండా ఆత్మ స్థైర్యం తో ప్రపంచాన్ని జయించిన వికలాంగులు మానవాళి కి ఆదర్శం అన్నారు కేంద్రం పెన్షన్ నీ 300 ల నుండి 3000 వేలకి పెంచాలి అన్నారు కేంద్రము లో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా పెంచక పోవడం దారుణమని అన్నారు త్వరలోనే కేంద్రం పెన్షన్ పెంచేలా కేంద్రమంత్రులు , బిజేపి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న సంఘాలు బిజేపి పై వత్తిడి తేవాలి అన్నారు మేము త్వరలోనే పెన్షన్ పెంచడం తో పాటు వికలాంగులకు ఆర్దికంగా ఆదుకుంటామని అన్నారు ఇప్పటికే జాబ్ పోర్టల్ కూడా ప్రారంభించామని రాబోయే 4 ఏండ్ల లో ఎన్నడు లేని విధంగా వికలాంగుల సంక్షేమం లో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని అన్నారు ఎన్నడు లేని విధంగా ఈ సారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మ్యారేజ్ ఇన్సెంటివ్ లకు 10 కోట్ల రూపాయలు కేటాయింపులు చేసిందనీ మొత్తం వికలాంగుల సంక్షేమం కి 87 కోట్ల 81 లక్షల రూపాయలు కేటాయించిందని అన్నారు , ఉద్యోగాలలో 4%, సంక్షేమము లో 5% రిజర్వేషన్ అమలు పరుస్తామని తెలియజేశారు ముత్తినేని వీరయ్య మాట్లాడుతూవికలాంగుల సంక్షేమ శాఖ నీ, వికలాంగుల కార్పొరేషన్ నీ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ నే అని, మొదట పెన్షన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నే అనీ, నెలసరి పెన్షన్ నీ అమలు చెసింది కాంగ్రెస్ పార్టీ నే అనీలి, ఉపాధి హామీ పథకం తెచ్చి క వికలాంగులకు 100 రోజులు పని కల్పించింది కాంగ్రెస్ పార్టీ నేనని,వికలాంగులు హక్కుల చట్టం -2016 నీ ఏకసభ్య కమిషన్-2011 ద్వారా రూపొందించింది కాంగ్రెస్ పార్టీనే అనీ,వికలాంగుల కీ విద్య లో ఇండ్లలో రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నే అనీ అసలు ఇప్పటి వరకు వికలాంగుల కి అమలు అవుతున్న చట్టాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఖచ్చితంగా రాబోయే 2 నెలల్లో వికలాంగులకు వేల మందికి ఉచితంగా 40%వైకల్యం కి సహాయ ఉపకరణాలు పంచుతామని తెలియ జేశారుగత ప్రభుత్వ హయం లో నెలకొన్న వికలాంగుల సమస్యలు ,వికలాంగ ఉద్యోగుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు, వికలాంగుల కార్పొరేషన్ లో మొదటి 100 రోజుల్లోనే మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి సమూల మార్పులు చేస్తూ ప్రక్షాళన చేశాం అన్నారు ముఖ్య మంత్రి వికలాంగుల ఆత్మ బంధువు రేవంత్ రెడ్డి నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చే ప్రాజా పాలనలి తెచ్చారని ఈ ఒక్క సంవత్సరం లోనే 87 మందీ ప్రభుత్వ హాస్టళ్ల లో ఉండే వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన వికలాంగుల అందరినీ మంత్రి , ఛైర్మెన్ అభినందనలు తెలిపారు వివిధ రంగాలలో అద్భుత విజయాలు సాధించి రాష్ట్రస్థాయి అవార్డ్స్ పొందిన 21 మందీ వికలాంగుల ను మంత్రీ లి చైర్మన్ మెమెంటో, ప్రేజ్ మనీశాలువాతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమం లో శాఖ సెక్రటరి అనితా రామ చంద్రన్, శాఖా డైరెక్టర్ శైలజ, ప్రభంజన్ రావ్ వేల మందీ వికలాంగులు , వివిధ వికలాంగుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వారీ కార్య వర్గాలు పాల్గొన్నాయి.

# ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఆర్డీవోకు జర్నలిస్టుల వినతి పత్రం



చౌటుప్పల్ డిసెంబర్ 3(నగర నిజం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చౌటుప్పల్ ది ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించి, అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాలను కూడా కేటాయించాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి కి చౌటుప్పల్ ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోనూరు రాంరెడ్డి ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోనూరి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్ర సాని సతీష్,సభ్యులు సిలివేరు శ్రీనివాస్,కొండమడుగు శ్రవణ్, ఊదరి శ్యామ్ సుందర్,బొమ్మ మల్లేష్,పల్లపు కృష్ణ, ఊదరి స్వామినాధన్, జగాల్ రెడ్డి,సుర్వి కిరణ్,లింగా నాయక్, ఎస్. లింగ స్వామి, భగవత్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవా ర్యాలీలో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్




జవహర్ నగర్ నగర నిజం న్యూస్ డిసెంబర్ 3 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు..మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు శానిటైజర్ సామాగ్రిని. నూతన వస్త్రాలు అందించి. వారు చేసే సేవలను గుర్తిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..అనంతరం మున్సిపల్ ఆఫీస్ నందు ఏర్పాటుచిన ఉచిత వైద్య . కంటి శిబిరం మున్సిపల్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ రెడ్డి కార్పొరేటర్లు మేకల లలిత యాదవ్ .శారద మనోహర్ రెడ్డి . లావణ్య సతీష్. కుతాడి సాయి .గొడుగు వేణు. ప్రేమల శ్రీనివాస్. ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి . పానుగంటి బాబు .పల్లపు రవి. సుబ్రహ్మణ్యం. కృష్ణ గౌడ్ వెంకటేష్ గౌడ్ . కో ఆప్షన్ సభ్యులు ఎం డి ఫారుక్ .శ్వేతా ముఖేష్. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి




ఖమ్మం ( నగర నిజం ప్రతినిది) ఖమ్మం జిల్లాలో 61 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ వారసులుకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని నిన్న ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.జీవో 81,85 ప్రకారం 20,555 మంది లో మిగిలిపోయిన 3797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఖమ్మం కలెక్టరేట్ ధర్నా చౌక్ లో నిజం తెలిపారు అనంతరం కలెక్టర్ కి జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల్లోని వీఆర్ఏ వారసులో హాజరైనారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వారసులు సంఘం జిల్లా అధ్యక్షులు చిర్రా నాగేశ్వరావు ఇబ్రహీం మొహిద్దిన్ యాకూబ్ పి నాగేశ్వరరావు రాము రఫీ జానీ స్వరూప ముత్తయ్య దస్తగిరి మీరా సాహెబ్ మై భుభి సరస్వతి బాబు మౌలాలి ఏడుకొండలు రామారావు పెంట సాహెబ్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ 15 వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుడిగా ఎండి యూనుస్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 3 ,(నగర నిజం): మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుడిగా కాంగ్రెస్ నాయకులు ఎండి. యూనుస్ నియామకమయ్యారు. మంగళవారం గజ్వేల్ లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజాపాలన సంబరాల్లో భాగంగా ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ కోఆర్డినేటర్ పారిజాత, నరసింహారెడ్డి, ఆధ్వర్యంలో 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. యూనుస్ ను ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంబరాలు ఎవరికోసం

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**



హైద్రాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం)కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంబరాలు ఎవరి కోసం చేస్తున్నారని,అది వారికే అర్థం కావడం లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు.మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూసుప్రీం కోర్టు తీర్పు వెలువడిన కొద్దీ గంటలకే వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని రేవంత్ రెడ్డి చెప్పారుదేశంలోనే వర్గీకరణ చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పిన ముఖ్యమంత్రి ఒక్క అడుగు ముందుకు వేయలేదని విమర్శించారురాజకీయంగా మాదిగలను ముంచింది కాంగ్రెస్ పార్టీ అని,సబ్ ప్లాన్ ను ముఖ్యమంత్రి నిర్వీర్యం చేస్తుంటే ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ నోరు మెదపడం లేదన్నారు.మాలలను ఒక కాంగ్రెస్ నాయకుడు రెచ్చ గొడుతున్నారన్నారుమాదిగలను ఒక వెట్కపు ముంచి.. మరో వెట్కపు మాలలను రెచ్చ గొడుతున్నారు ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ విధానం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ ను చట్ట సభల్లో అడుగు పెట్టకుండా ఓడించి, అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని,ఏడాది సబ్ ప్లాన్ అమలు తీరు తెన్నలపై రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.6 అబద్ధాలు, 66 మోసాలతో బిజేపీ వేసిన ఛార్జ్ షీట్ కి కాంగ్రెస్ సమాధానం చెప్పలేకపోతుంది ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ వ్యవహారంలో కేటీఆర్ ఏమీ సమాధానం చెబుతారని ప్రశ్నించారుదళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ చెయ్యకుండా పబ్బం గడుపుకున్నారుఎస్సీ వర్గీకరణను దేశంలో అమలు చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతానని రేవంత్ రెడ్డి చెప్పారు ఛార్జ్ షీట్ పెట్టే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవలలో భాగంగా మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా అధ్యక్షతన

**కమీషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో**




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 3 ,(నగరనిజం): గజ్వేల్ పట్టణంలో ఉదయం 10:00 గంటల నుండి మున్సిపల్ కార్యాలయం నుండి ఓల్డ్ మార్కెట్ హనుమాన్ టెంపుల్ వరకు ర్యాలీ ర్యాలీ నిర్వహించడం జరిగినది.మున్సిపల్ చైర్మన్, కమీషనర్, ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయడం జరిగినది.పారిశుద్ధ్య కార్మికులు అందించే సేవల గురించి మాట్లాడడం జరిగినది. వారి వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయించి వారికి కావాల్సిన మందులను ఇప్పించడం జరిగినది. తదనంతరం వారికి సామూహిక భోజన ఏర్పాట్లు కార్యాలయంలో చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి , వైస్ చైర్మన్ జక్కియోద్దీన్ , మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ , మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ , మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కో-అప్షన్ సభ్యులు, కార్యాలయ సెక్షన్ హెడ్స్, మెప్మా సి ఓ ఆర్ పి లు, కార్యాలయ సిబ్బంది, ఆశావర్కర్లు, మహిళ సంఘాల సభ్యులు మరియు తదితరులు పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ పాఠశాల స్వీపర్ కు రూ. 30వేల వేతనం సొంతంగా అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 3 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వీర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వీపరుగా పనిచేస్తున్న శ్రీనివాస్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సొంతంగా వేతనం అందజేశారు. గత సంవత్సరం నుండి ఏలాంటి జీతాలు ప్రభుత్వం ద్వారా సమకూరనందుకు తనసొంత డబ్బులు 30,000 రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో స్వీపర్ శ్రీనివాస్ కు వేదనానికి సంబంధించిన డబ్బులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ చిందం నరసింహులు ప్రభాకర్ రెడ్డి పార్టీ ప్రెసిడెంట్ జంగల్ నరసింహ, మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యురాలుగా పంజాల ప్రశాంతి రాజు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 9 వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యురాలుగా మాజీ ఎంపీటీసీ పంజాల ప్రశాంతి రాజు నియామకమయ్యారు మంగళవారం గజ్వేల్ లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజాపాలన సంబరాలు ,ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ కోఆర్డినేటర్ పారిజాత నరసింహారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి పంజాల ప్రశాంతి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాసరెడ్డి, పీర్లపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వహిద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాయపల్లిలో శ్రీకాంత చారి వర్ధంతి

**తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్న యువకులు**
**శ్రీకాంత్ చారి చిత్రపటానికి నివాళులర్పించిన గ్రామ యువకులు**



డిసెంబర్ 03,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటయపల్లి గ్రామంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి వర్ధంతిని గ్రామ చౌరస్తాలో చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,యువకులు శ్రీకాంత్ చారి చిత్రపటానికి నివాళులు అర్పించారు.శ్రీకాంత చారి తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని,పెట్రోల్ పోసుకొని ఆత్మబలిదానం చేసుకున్నారు. శ్రీకాంత చారి మరణంతో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం తీవ్ర రూపం దాల్చిందని గ్రామ యువకులు ఉత్తమ జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం





ఖమ్మం (నగర నిజం (బ్రహ్మం) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో బిటిడి జేఏసీ చైర్మన్ టీవీ చలమయ్య ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు హాజరైనారు. దివ్యాంగులు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని సూచించారు. దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిల్స్ చేతి కర్రలు పంపిణీ చేశారు. దివ్యాంగులను శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరావు బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మరియు సంఘ ఉపాధ్యక్షులు బాకీ రామకృష్ణ సలహాదారులు గడిపూడి భాస్కర రావు కొరివి వీరన్న ఆకం లక్ష్మి ఎర్రం రామారావు పేరాల స్వామి పిల్లి నాగరాజు డాక్టర్ వస్తానని తల్లి నాగేశ్వరరావు తిరపమ్మ గోపి గంజి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి**
**టి పి సి సి సభ్యులు బడగంపేట్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి**
**గజ్వేల్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ , 3,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇందిరమ్మ కమిటీ సభ్యుల కార్యక్రమానికి విచ్చేసిన టిపిసిసి సభ్యులు బడగంపేట్ మేయర్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ పారిజాతం ,సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బడగంపేట్ మేయర్ పారిజాతం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేసిన సేవలు కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా తల్లి రుణం తీర్చుకోవాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినట్టు రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపొందడానికి నాయకులు కార్యకర్తలు కష్టపడాలి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన ఉండే పార్టీ అని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో వారి కార్యకర్తలకు, అనర్హులకు మాత్రమే డబల్ బెడ్రూం కేటాయించారని తెలిపారు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూసిందని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాగానే మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ మహిళల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహిస్తూ ఆరోగ్యశ్రీ పథకాన్ని, మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ విజయ కథనం ఎగురవేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, ములుగు మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జగదేవపూర్ మండలం నాయకులు రవీందర్ రెడ్డి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మతిన్ , అజ్గర్ , ఉడెం శ్రీనివాస్ రెడ్డి, గాడి పల్లి శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్ , శ్రావణ్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎం.రాజేష్‌గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంటారం మల్లేష్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 3 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో బంటారం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంచినపల్లి రాజేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా శాలువలతో సన్మానం చేసి వారితో కేక్ కట్ చేయించిన బంటారం మల్లేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పనుల్లో నాణ్యత ఉండాలి**
**జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 నగరనిజం : వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న పనుల్లో నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. వికారాబాద్ రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభం చేయనున్న క్రమంలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ గదులను పరిశీలించి ఆసుపత్రి ఆవరణతో పాటు గదులన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. అనంతరం అనంతగిరిగుట్టలో నిర్మించిన సమీకృత ఆయుష్ వైద్య శాలను పరిశీలించారు. వైద్యశాల ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలను సమర్పించాలని టీఎస్ జిఎంఐడిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ ను ఆదేశించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రామ్ చందర్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, డిఎంహెచ్ఓ వెంకటరమణలు ఉన్నారు.

# హెూంగార్డ్స్ సేవలు మరువలేనివి

**పదవి విరమణ పొందిన హెూంగార్డును సన్మానించిన జిల్లా ఎస్పీ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 నగర నిజం : హెూంగార్డ్స్ సేవలు వెలకట్టలేనివని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు.పదవి విరమణ పొందిన హెూంగార్డ్ సత్తయ్యను సన్మానించిన జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి. వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లోని కమ్యూనికేషన్ విభాగంలో దీర్ఘకాలంగా సేవలందించిన హెూం గార్డ్ అధికారి జి . సతయ్య పదవీ విరమణ చేయడంతో జిల్లా ఎస్పీ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన హెూం గార్డ్స్ అధికారులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని, ఏదైనా అవసరం ఏర్పడితే నేరుగా సంప్రదించాలని కోరారు. అలాగే, హెూం గార్డ్స్ అధికారులు పోలీస్ శాఖకు చేసే సేవలు ఎంతో విలువైనవని, వారి సేవలను ఎప్పటికీ మరువలేమని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ డేవిడ్, జిల్లా హెూంగార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్ పాషా,జిల్లా లోని హెూంగార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# డీఈఈ సెట్ - 2024-26 రెండవ విడత వెరిఫికేషన్

**డైట్ కళాశాల ప్రిన్సిపల్ కె.రామాచారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 నగరనిజం :ఉమ్మడి రంగారెడ్డి ,మేడ్చల్, వికారాబాద్ జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలల్లో డి.ఈ.ఈ.సెట్ 2024-26 రెండు సంవత్సరముల కోర్సులో చేరడానికి రెండో విడత సర్టిఫికెట్స్ వేరిఫికేషన్ కు 05-12-2024 న హాజరు కావాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కే. రామాచారి తెలిపారు. మరియు 07-12-2024 నుంచి 09-12-2024 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని ఆలాగే 13-12-2024 న సీట్లు కేటాయిస్తారు. మరియు 13-12-2024 నుంచి 17-12-2024 వరకు ఫీజు చెల్లించి, అలాట్మెంట్ లెటర్ తో సీటు అలాట్ అయిన కళాశాలలో ఒరిజినల్ ధృవపత్ర లను కళాశాలలో సమర్పించి రిపోర్ట్ చేయాలని ఆలాగే కళాశాల బదిలీ కొరకు 07-12-2024 నుండి 09-12-2024 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కే. రామాచారి ఒక ప్రకటనలో తెలిపారు.

# కాలుష్యాలతో అతలాకుతలమవుతున్న అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని అలాంటి ప్రమాదాలు హైదరాబాద్ నగరానికి రాకుండా అభివృద్ధికి ఒక క్రమపద్ధతిలో బాటలు వేస్తున్నాము...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ / నగరనిజం :** దేశంలో ముఖ్య నగరాలైన ఢిల్లీ, ముంబయ్, చెన్నై, బెంగుళూరు, కోల్‌కతా నగరాలు వాయు, భూమి, నీటి కాలుష్యాలతో అతలాకుతలమవుతున్న అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని అలాంటి ప్రమాదాలు హైదరాబాద్ నగరానికి రాకుండా అభివృద్ధికి ఒక క్రమపద్ధతిలో బాటలు వేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా Hyderabad Rising ఉత్సవాలను హెచ్ఎండీఏ మైదానంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నగరంలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ గా ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ గారితో పాటు పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ...దేశంలోని ప్రధాన నగరాలు ఎదుర్కొంటున్న ప్రమాదకర పరిస్థితులను గమనించే మూసీ నదిని ప్రక్షాళన చేయాలని, నదికి పునరుజ్జీవం చేయాలని సంకల్పించాం. వరదలొస్తే నగరంలో ఎక్కడికక్కడ నీళ్లు నిలిచే పరిస్థితి వచ్చింది. అందుకే నగరంలో 141 ప్రాంతాల్లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ కడుతున్నాం.భవిష్యత్తరాలకు ఒక అద్భుతమైన హైదరాబాద్ నగరాన్ని అందించాలి. అప్పుడే నగరం ప్రపంచ పెట్టుబడులకు వేదిక అవుతుంది. ప్రపంచ పటంలో ఒక అద్భుతమైన నగరంగా నిలబడుతుంది.మనం బాగుపడటానికి ఎవరో వస్తారని చూసుకుంటూ కూర్చుంటే ఈ నగరం వరదలతో ముంచెత్తుతుంది. కాలుష్యం కోరల్లో చిక్కుకుంటుంది. నాలాల ఆక్రమణలను తొలగించాలి. మూసీని ప్రక్షాళన చేయాలి. పారిశ్రామిక కాలుష్యాలు మూసీలో కలవకుండా నియంత్రించాలి.చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించుకున్న చోట ఆక్రమణలను తొలగించడానికి హైడ్రా పనిచేస్తుంది.రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షించే తెలంగాణకు మణిహారంగా 35 వేల కోట్ల రూపాయలను వెచ్చించి 360 కిలోమీటర్ల పొడవున రీజినల్ రింగ్ రోడ్డును చేపట్టాం. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు సాధించి రీజినల్ రింగ్ రోడ్డును పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాం.రీజినల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు మధ్యన రేడియల్ రోడ్లు వేయడానికి 15 వేల కోట్ల రూపాయల వ్యయం చేయగలిగితే తద్వారా 60 శాతం తెలంగాణను అభివృద్ధి బాటన పడుతుంది.ఇబ్రహీంపట్నంలో 250 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ ఏర్పాటు చేస్తున్నాం. అందులో కూరగాయలు, ఫ్రూట్ మార్కెట్, డెయిరీ, పౌల్ట్రీ, మీట్ ప్రాడక్ట్స్ సదుపాయాలు ఉంటాయి. వీటికి అనుబంధంగా కోల్డ్ స్టోరేజీలను నిర్మిస్తాం.ముచ్చర్ల ప్రాంతంలో 40 నుంచి 50 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ఫ్యూచర్ సిటీని ప్రతిపాదించాం. 1 ఏప్రిల్ - 30 నవంబర్ 2023 ఆరు నెల్లతో పోల్చితే 1 ఏప్రిల్ - 30 నవంబర్ 2024 కాలంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ 29 శాతం పెరిగింది.రాజధాని హైదరాబాద్ నగరానికి పెట్టుబడులు, ప్రపంచ పర్యాటకులను ఆకర్షించాలంటే మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి నుంచి నీటిని తరలింపు, మూసీ ప్రక్షాళన చేయకతప్పదు. ఈ ప్రాజెక్టులన్నింటికీ రాబోయే 4 సంవత్సరాల్లో లక్షన్నర కోట్ల రూపాయలు కావాలి.హైదరాబాద్ నగరమే మన ఆదాయం. ఆత్మగౌరవం. నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం. ఆ ప్రణాళికల ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు తీసుకొచ్చి నగరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు.

# వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో వైభవంగా ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు







వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 నగర నిజం :తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తారీకు నుంచి 9వ తారీఖు వరకు ప్రజల పాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం నాడు వికారాబాద్ మున్సిపల్ శాఖ తరపున, చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ట్రాక్టర్లు, శానిటేషన్ ఆటోలతో ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో వికారాబాద్ మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులు తెలంగాణ గీతాలు ఆలపించడం, వివిధ పాఠశాలల విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సేవకులను చైర్ పర్సన్ సన్మానించడం జరిగింది. అనంతరం పారిశుద్ధ్య సేవకులకు హెల్త్ క్యాంప్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, టీపిఓ వేణు గోపాల్, మేనేజర్ కృపాకర్, మెప్మా రవి, మెప్మా వెంకట్, ఏఈ అనిల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఏసు, అకౌంటెంట్ వాసవి, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది రామకృష్ణ, జవాన్లు చిన్నయ్య, శ్రీను, ఆశయ్య, శంకర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా టూ కె రన్ ప్రారంభించిన కలెక్టర్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 నగరనిజం : ఆరోగ్యమే మహాభాగ్యం ఉన్నత చదువులు ల తో పాటు ఆరోగ్యం కుడా చాలా ముఖ్యమని , ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా మున్సిపల్ పరిది లో ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రంలోని ఎన్నపల్లి చౌరస్తా నుండి ఎన్ టి ఆర్ చౌరస్తా వరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి నారయణ రెడ్డి , మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్ ,జిల్లాఅధికారులు, విద్యార్థిని విద్యార్థులు, యువకులతో కలిసి 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయోత్సవాల కార్యక్రమాలను తొమ్మిది రోజులపాటు శాఖల వారీగా నిర్వహించడం జరుగుతుందని, ఆయా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఎంత ఎదిగిన ప్రతిరోజు 24 గంటల సమయంలో ప్రతిరోజు ఉదయం గంటపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఒక గంట పాటు ఆరోగ్య సూత్రాలను పాటించాలని సూచించారు. చిన్నతనం నుండే ఆరోగ్య సూత్రాలను పాటిస్తే వయసు పెరిగిన కొద్ది ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వ్యాయామం చేయాలని సూచించారు. టూ కే రన్ విజయవంతం చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ప్రజా పాలన పై ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , డి వై ఎస్ ఓ హనుమంతరావు రావు , డి టి డి ఓ కమలాకర్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహమ్మద్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, బి సి.మైనార్టీ , ఎస్ టి హాస్టల్స్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బైబిల్ కళాశాలలో అనాధ విద్యార్థినిపై వేధింపులు

**అధ్యాపకుడు వినయ్ కుమార్ శారీరకంగా మానసికంగా వేధింపులకు గురి చేశాడని బాధితురాలు ఆరోపణ**
**అధ్యాపకుడి పై కేసు పెట్టిన ఇప్పటివరకు అయిన పై చర్యలు తీసుకోలేదని ఆరోపణ**







మేడ్చల్ డిసెంబర్ 03 (నగర నిజం)మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామం పరిధిలో గల భారత్ బైబిల్ కాలేజీలో ని ఓ అనాధ విద్యార్థిని (20) పై అదే కళాశాలకు చెందిన అధ్యాపకుడు వినయ్ కుమార్ శారీరకంగా,మానసికంగా వేధింపులకు గురిచేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో అధ్యాపకుడు వినయ్ కుమార్ పై మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో కేసు సైతం నమోదయింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు అధ్యాపకుడు వినయ్ కుమార్ పై కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను బాధితురాలు మీడియాకు వివరించారు.విజయవాడకు చెందిన 20 సంవత్సరాల యువతి డబిల్ పూర్ గ్రామ పరిధిలోని భారత్ బైబిల్ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ థియాలజీ ఫైనల్ ఇయర్ చదువుతున్నానని తెలిపింది. తాను అనాధ కావడంతో అధ్యాపకుడైన వినయ్ కుమార్, ప్రతిరోజు మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేశాడని ఆయన వేధింపులను భరించలేక కళాశాల డైరెక్టర్ అయిన జోజి రెడ్డికి ఫిర్యాదు చేశానని బాధితురాలు పేర్కొన్నారు. అయితే కళాశాల డైరెక్టర్ జోజి రెడ్డికి ఫిర్యాదు చేసినప్పటి నుండి వేధింపులు ఎక్కువ అయ్యాయని తెలిపారు. బూతులు తిట్టడం, నువ్వు అనాధవు, ని ఆరోగ్యం బాగుండదు , నీకెందుకు చదువు చెప్పాలి, ఎందుకు వసతి కల్పించాలి, ఈ సౌకర్యాలు వేరే వాళ్ళకి కల్పిస్తే బోలెడన్ని డబ్బులు వచ్చేవి అంటూ తోటి విద్యార్థుల ముందు అవహేళన చేస్తూ వేధింపులకు గురి చేశాడని బాధితురాలు ఆరోపించారు. ఆయన వేధింపులను భరించలేక మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. అయితే అధ్యాపకుడు వినయ్ కుమార్ పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు అయినప్పటికీ ఆయనపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితురాలు ఆరోపించారు. ఈ విషయంలో సైబరాబాద్ సీపీని సైతం కలిశానని, అయినా ఇప్పటివరకు అధ్యాపకుడు వినయ్ కుమార్ పై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అయితే పోలీస్ స్టేషన్లో పెట్టిన కేసును ఉపసంహరించు కోవాలని ఈ విషయంలో మాట్లాడేందుకు కళాశాలకు రమ్మని కళాశాల యాజమాన్యం పిలిస్తే కళాశాలకు వెళ్లానని, కళాశాలకు వెళ్ళాక నిన్ను కళాశాల నుండి డిస్మిస్ చేశామని మళ్లీ కళాశాలకు ఎందుకు వచ్చావు అంటూ దురుసుగా ప్రవర్తించి నీవల్ల కళాశాలకు చెడ్డ పేరు వస్తుందంటూ తనపై అక్రమంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టారని బాధితురాలు తెలిపారు. తాను అనాధ కావడం వల్లే కళాశాల యాజమాన్యం తనను చిన్నచూపు చూస్తుందని, వేధింపులను తట్టుకోలేక పోలీసుల కు ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు అధ్యాపకుడు వినయ్ కుమార్ పై చర్యలు తీసుకోలేదని బాధితురాలు ఆరోపించారు.ఇంకో రెండు నెలల్లో ఫైనల్ ఇయర్ పూర్తవుతుందని, కళాశాలకు వచ్చేందుకు మళ్లీ అవకాశం కల్పించాలని బాధితురాలు డిమాండ్ చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# హైడ్రా మళ్లీ దూకుడు...ప్రజల్లో మళ్ళీ టెన్షన్ టెన్షన్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3నగరనిజం : మళ్లీ హైడ్రా దూకుడు ఒక అడుగు ముందుకు వేయనుంది.తెలంగాణ రాష్ట్రంలో చెరువులపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న సంచలన నిర్ణయమే హైడ్రా. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న చాలా అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేసింది. రాష్ట్ర చరిత్రలోనే హైడ్రా ఏర్పాటు చేసిన 100 రోజుల వ్యవధిలోనే 300 అక్రమ నిర్మాణాలకు పైగా నేలమట్టం చేసింది. ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం జూలై 19వ తేదీన హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 99ను తీసుకువచ్చింది. దీంతో జూలై 26 నుంచి కూల్చివేతలను మొదలుపెట్టింది హైడ్రా. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చివేసింది. 100 రోజుల్లో 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగింది. జీహెచ్ఎంసీతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు మామూలుగా లేదు. హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో దేశవ్యాప్తంగా హైడ్రా పేరు మారుమోగిపోయింది.

### అల్మాస్‌గూడలో హైడ్రా కూల్చివేతలు

బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో ఇవాళ(మంగళవారం) హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అల్మస్‌గూడాలో కబ్జాకు గురైన పార్కును హైడ్రా అధికారులు కాపాడారు. పిల్లల ఆట పరికరాలను తొలగించి ఆ స్థలం తనదంటూ ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేయడంతో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్థానికంగా లేఅవుట్లను పరిశీలించి.. పార్కు స్థలంగా హైడ్రా అధికారులు గుర్తించారు. కంటైనర్ తొలగించి పార్కు స్థలాన్ని కాలనీవాసులకు హైడ్రా అధికారులు అప్పగించారు.

**తీవ్ర వ్యతిరేకత రావడంతో..**

అయితే.. హైడ్రా కూల్చివేతలపై ప్రజలు హడెలెత్తిపోయారు. ఎప్పుడు ఎవరి ఇంటిని కూల్చివేస్తారో అని భయాందోళనలో గడిపారు ప్రజలు. హైడ్రా కూల్చివేతలపై పలు చోట్ల తీవ్రమైన వ్యతిరేకత కూడా వచ్చింది. పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించగా.. హైడ్రా చట్టబద్ధతపై కోర్టు కూడా ప్రశ్నించింది. జీవో 99పై స్టే ఇవ్వాలంటూ అనేక మంది హైకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ క్రమంలో హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు.

**ఏకధాటిగా కూల్చివేతలు..**

నగరంలోని కూకట్‌పల్లి, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. మూడు ప్రాంతాల్లోని 8ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించింది హైడ్రా. ఈ సమయంలో హైడ్రాపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు. అప్పులు చేసి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే తాము హైడ్రా చర్యతో రూ.లక్షల్లో నష్టపోయి రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు. అలాగే అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్‌ను నిర్వహించింది. పగలు రాత్రి కూల్చివేతలు చేపట్టింది. దాదాపు17 గంటలపాటు హైడ్రా నాన్ స్టాప్ కూల్చివేతలు చేపట్టింది. ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్ గుడాలో 16 విల్లాలను కూల్చివేసింది.

**పూర్తిస్థాయిలో బాధ్యతలు...**

ఇటీవల ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో హైడ్రాకు అప్పగిస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రేటర్ పరిధిలోని అక్రమ కట్టడాలన్నీ కూల్చివేసే పవర్ హైడ్రాకు ఇచ్చింది. ఈ మేరకు జీవో నెంబర్ 199ను ప్రభుత్వం విడుదల చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలో పలుమార్పులు చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలో మున్సిపల్ శాఖలో 374%దీ% ప్రత్యేక సెక్షన్ చేర్చింది. దీంతో బల్దియాతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల పరిధిలో హైడ్రా దూకుడు పెంచనుంది. ఇక నుంచి జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షిస్తారు. అక్రమ కట్టడాలకు నోటిసులు జారీ నుంచి కూల్చివేతల వరకు అన్నీ హైడ్రా చేయనుంది.

**హైడ్రాకు జీహెచ్ఎంసీ అధికారుల బదిలీ..**

తాజాగా ప్రభుత్వ అనుమతితో కట్టిన నిర్మాణాలను కూల్చమని హైడ్రా స్పష్టం చేసింది. అలాగే జీహెచ్ఎంసీ పరిధిలోని పలు అధికారాలను హైడ్రాకు బదలాయిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు (జీవో-191) జారీ చేసింది. జీవో 191తో హైడ్రా కు ప్రభుత్వం ఫుల్ పవర్స్ ఇచ్చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలోని 374 బీ అధికారులను హైడ్రాకు బదలాయిస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ-1955 చట్టంలోని సెక్షన్ 374-బీ ప్రకారం చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, రోడ్లు, డ్రైన్‌ల పరిరక్షించాల్సి ఉంటుంది. ఈ అధికారాలను హైడ్రాకు బదిలీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. మంత్రివర్గ ఆమోదంతో ఆర్డినెన్సు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపింది. దీనిని ఆమోదిస్తూ ఈ నెల 3వ తేదీన గవర్నర్.. గెజిట్ విడుదల చేశారు. ఈ మేరకు తాజాగా పురపాలక శాఖ జీవో 191ను జారీ చేసింది. ఆర్డినెన్స్, జీవో జారీతో హైడ్రా చర్యలకు సంబంధించి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని అధికార వర్గాలు చెబుతున్నాయి. దీంతో పాటు సిటీలో వరద ముంపు సమస్య పరిష్కారం, ట్రాఫిక్ నియంత్రణ, చెట్ల సంరక్షణపైనా హైడ్రా ఫోకస్ చేయనుంది.

# ఎస్సీ వర్గీకరణకు జనసేన మద్దతు
# భైరపోగు సంభ శివ



హైదరాబాద్ డిసెంబర్ 3 (నగర నిజం ) హైదరాబాద్ లో ఎస్సీ వర్గీకరణకు సంబదించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ డా షమీమ్ అక్తర్ తన చాంబర్లో కలిసి జనసేన పార్టీ తరపున ఎస్సీ వర్గీకరణ అంశంపై జనసేన పార్టీలో ఉన్న మాదిగ నాయకులగా ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా మా వైఖరి వెల్లడించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ పైన ఆగస్టు 1/2024 తారీకున ఏడుగురు సభ్యుల న్యాయ ధర్మాసనం తీర్పును జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ స్వాగతించిన విషయము తెలిసిందే. అలాగే పవన్ కళ్యాణ్ మరియు జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జీ నేమూరి శంకర్ గౌడ్ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తూనే ఎస్సీ కులాల్లో ఐక్యతను కూడా మాదిగ, మాల, ఉపకులాల మేధావులు, విద్యావంతులు ఉద్యమకారులు కాపాడాలని చేసిన సూచనలకు కట్టుబడి ఉంటూనే తెలంగాణ జనసేన పార్టీలోని మాదిగ నాయకత్వం కూడా సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తుంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భైరపోగు సాంబశివుడు మాట్లాడుతూ....ఎస్సీ వర్గీకరణ అంశంపై మూడు దశాబ్దాలుగా మాదిగలు, ఉప్పకులాలు చేస్తున్న ఉద్యమాన్ని తెలంగాణ జనసేన పార్టీ లో ఉన్న మాదిగల నాయకులుగా మేము సంపూర్ణ మద్దతు తెలుపుతూ తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుపరచి మాదిగలకు మరియు ఎస్సి లో ఉండే 57 ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని కోరడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ జనాభాలో అతిపెద్ద కులమైన మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ జనాభాలో ఉన్న కులాల జనాభా దామాషా ప్రకారం వారి వారి కులాలకు రావాల్సిన వాటా వారికి వచ్చే విధంగా ఈ ఏక సభ్య కమిషన్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ముకురాల కృష్ణగారు, టి.రమేష్గారు, స్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**బషిరాబాద్ మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 3: తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా బషిరాబాద్ మండలం కాశింపూర్, మల్కన్గిరి, గోటికకుర్దు,భోజ్యానాయక్ తండా, బాబునాయక్ తండా, మాసన్పల్లి, కోర్విచ్చేడ్ గని, క్యాదగిరా, ఇందర్చెడ్, జీవంగి తదితర గ్రామాలలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పర్యటించి..పలు అభివృద్ధి పనులకు గ్రామాలలో శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో వ్యవసాయానికి రూ. 54,280 కోట్లు ఖర్చుచేసిన ఏకైక రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. దేశంలోఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ, సన్నరకం వడ్లకు 500 బోనస్ ఇచ్చిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సొంతమన్నారు. మరొకవైపు.. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వెనుక అడుగు వేయ్యలేదన్నారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు మేలు జరుగుతుందని..త్వరలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన అనేది చారిత్రాత్మకమైన నిర్ణయం అని గుర్తు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 400 కోట్ల రూపాయలు రోడ్ల కోసం వినియోగించడం జరుగుతుందని, ప్రజా ప్రభుత్వంలో మహిళ సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడం జరిగిందని అన్నారు. ఏడాది పాలనలో నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ వాళ్ళు ఎన్ని కుట్రలు చేసినా గ్రూప్ -1 డిఎస్సి పరీక్షలు నిర్వహించి విజయవంతం చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, బషిరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, సీనియర్ నాయకులు అజయ్ ప్రసాద్, కశింపూర్ నరేందర్, మల్కాన్ గిరి బాలకృష్ణ, గోటిగకుర్దు విష్ణువర్ధన్ రెడ్డి, క్యాదగిరి రాజు, భీమయ్య,ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా రెడ్డి సంఘం ప్రెసిడెంట్‌గా వై.వెంకట్రామారెడ్డి



నారాయణపేట,డిసెంబర్ 3,( నగర నిజం ): నారాయణపేట జిల్లా రెడ్డి సంఘం జిల్లా ప్రెసిడెంట్గా మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామానికి చెందిన, సింగల్ విండో చైర్మన్ గా వై. వెంకట్రామారెడ్డిని ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన రెడ్డి సంఘం జిల్లా ఎన్నికల్లో వివిధ గ్రామాలకు చెందిన నలుగురు రెడ్డి సంఘం కమిటీ లో ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. నారాయణపేట జిల్లా రెడ్డి సంఘం ప్రెసిడెంట్ గా వై.వెంకట్రామారెడ్డి ఎన్నిక పట్ల సంఘం సభ్యులు నాగేశ్వర్ రెడ్డి,అప్పంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,నాయకులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో అస్థవ్యస్తంగా విద్య వ్యవస్థ



కూకట్పల్లి డిసెంబర్ 03,(నగర నిజం ప్రతినిధి)మాజీ మంత్రి వర్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు ప్రాణాలతో చెలగాటం ఆడుతూ విద్య వ్యవస్థని, విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న నేపథ్యలో విద్యార్థుల రక్షణ కొరకు బి ఆర్ ఎస్ వి గురుకుల బాట కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది.ఇందులో భాగంగా మంగళవారం రోజు మేడ్చల్ జిల్లాలోని టీజీఎంఆర్ఐఈ ఎస్, కుత్బుల్లాపూర్, హైదర్ నగర్, శేరిలింగంపల్లి గురుకుల స్కూలను సందర్శించడం జరిగింది.

సందర్శనలో కుళ్లిన కూరగాయలు, తాగు నీటి సమస్యలు, డైట్ చార్జీల పెండింగ్లు, స్టాఫ్ కొరత వంటి విషయాలను గమనించిన బి.ఆర్.ఎస్.వి మేడ్చల్ జిల్లా ఇన్చార్జి వి.అశ్వంత్ కుమార్ మీడియాకు తెలిపారు

# మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఘన సన్మానం



నారాయణపేట,డిసెంబర్ 3,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణములోని స్థానిక శాసనసభ్యుల గారి నివాసమునందు నేటికీ గెలిచి సంవత్సరము పూర్తి చేసుకున్న సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారిని శాలువలు పూలమాలతో ఘనంగా సన్మానించిన మైనారిటీ నాయకులు అబ్దుల్ రహమాన్, కోఆప్షన్ సభ్యులు శంషొద్దిన్,మైనారిటీ మండల అధ్యక్షులు మొహమ్మద్ ఫయాజ్, పట్టణ అధ్యక్షులు హుసమోద్దీన్, హెూటల్ నయీమ్, మంజుర్ ఇలాహి, పీర్ పాషా, అజిజ్, ఇబ్రహీం, ఖాసీం గారు నాదీర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ రేషన్ బియ్యం గడువులోగా అప్పజెప్పాలి:కలెక్టర్




నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 3 (నగరనిజం ప్రతినిది ఎర్రం నాగేంద్రం) పెండింగ్ బియ్యాన్ని గడువులోగా చెల్లించకుంటే క్రిమినల్ కేసులు పెడతామని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ మరియు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్ లేని మిల్లులకే ప్రస్తుత సీజన్లో వరిని అందించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.2021- 22-23 సంవత్సరానికి సంబంధించిన యాసంగి సీజన్కు ఎఫ్సీఐ గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎమ్మార్) ఇవ్వని మిల్లర్లు 25% పెనాల్టీ తో వచ్చే జనవరి 16 లోగా చెల్లించకుంటే అట్టి మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని మిల్లర్లను హెచ్చరించారు.మంగళవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో సీఎంఆర్ బియ్యం పంపిణీ బకాయిలపై నాగర్ కర్నూల్నియోజకవర్గం లోని 42 మిల్లులతో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి లతో కలిసి నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....2020 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు సీఎంఆర్, ప్రభుత్వానికి అందించే బియ్యంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన బిల్లులు ప్రభుత్వం విధించిన గడువులోగా పెనాల్టీతోపాటు అందించని మిల్లులపైన జనవరి 16 నుండి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఆర్ఆర్ఎఫ్ ద్వారా మిల్లులను జప్తు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వం విధించిన గడువులోగా పెనాల్టీతోపాటు పూర్తిస్థాయిలో సీఎంఆర్ బియ్యాన్ని చెల్లించాలని లేకుండా తీవ్ర స్థాయిలో పరిణామాలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 42 మిల్లులు దాదాపు 22 కోట్ల విలువ గల బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని మిల్లులతో నేడు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.నియోజకవర్గానికి చెడ్డ పేరు రాకుండా మిల్లర్లు అందరూ నిర్ణీత గడువులోగా 2021 సంవత్సరం నుండి ఉన్న బకాయిలను పెనాల్టీతోపాటు బియ్యాన్ని అందించాలని ఎమ్మెల్యే సూచించారు. గడువులోగా అందించకుంటే అట్టి మిల్లర్లపై ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యులు కావలసి ఉంటుందని ఆయన చెప్పారు.సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్, అధికారులు నాగర్ కర్నూల్ నియోజకవర్గ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యాన్ని తక్కువ రేటుకు అమ్ముకోవద్దు రైతులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కీలక సూచనలు



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 3 నగర నిజం ప్రతినిధి (ఎర్రం నాగేంద్రం) రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు సన్న రకానికి 500ల రూపాయల బోనస్ అందిస్తుందని, రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గ్రామా రైతు వేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...... నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సన్నరకం వరికి రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆయన ఆరా తీశారు. రైతుల నుంచి ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని, ట్రాన్స్‌ఫోర్ట్, గోనె సంచులు, ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతులు తొందరపడి ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యం అమ్మి నష్టపోవద్ద అని కలెక్టర్ సూచించారు. ఈ క్రమంలో ఆయన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరిధాన్యం అకాల వర్షాలకు తడవకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు అసౌకర్యం జరగకుండా వెంటనే రైస్ మిల్లుకు తరలించే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ రైతులకు కీలక సూచనలు చేశారు. తక్కువ రేటుకు అమ్ముకోవద్దు అని తెలిపారు. ప్రభుత్వం ద్వారానే అమ్ముకోవచ్చని పూర్తి గిట్టుబాటు ధర తో పాటు సన్న రకానికి 500ల బోనస్ లభిస్తుందన్నారు. తేమ శాతం పరిశీలించి వెంటనే కొనుగోలు చేసి అందుకు మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చునని, వాటిని వెంటనే సరి చేస్తామని తెలియజేశారు. కలెక్టర్ వెంట వరి కొనుగోలు కేంద్రం నిర్వహణకులు రైతులు తదితరులు ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గౌడ సంఘం ముద్దుబిడ్డ జాల స్వామి అడ్వకేట్ అయిన సందర్భంగా చిరు సన్మానం

**ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 3,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం ముద్దుబిడ్డ జాల స్వామి అడ్వకేట్ అయిన సందర్భంగా ఈరోజు గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మిఠాయి తినిపించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు భూసన్న గారి యాదగిరి గౌడ్, భూసన్న గారి బాలరాజు గౌడ్, చెకిల్లశ్రీనివాస్ గౌడ్, భూసన్న గారి భుచ్చగాడ్, కొలిశాల ఉప్పలయ్య గౌడ్, కొలిశాల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ కుమార్ గౌడ్ ,మామిండ్ల రమేష్ గౌడ్ , కొలిశాల రవి గౌడ్ , మారగాని మల్లేశం గౌడ్ ,జాల మల్లేశం గౌడ్, జాల శివ గౌడ్, కొలిశాల ఉప్పలయ్య గౌడ్, భూసన్న గారి రాజు గౌడ్, హరికృష్ణ గౌడ్, వర ప్రసాద్ గౌడ్, అంకూరి ఉపేందర్ గౌడ్, చెకిల్ల శ్రీనివాస్ గౌడ్, సత్త గౌడ్ , కొలిశాల శ్రీనివాస్ గౌడ్ ,తదితరులు గౌడ సంఘం నాయకులు, యువకులు ,పాల్గొన్నారు

# వైకల్యం అనేది శరీరానికి కానీ సంకల్పానికి కాదు

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 3 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) దివ్యాంగుల అభివృద్ధికి పూర్తిస్థాయిలో అండగా ఉంటానని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి పేర్కొన్నారు.దివ్యాంగులు మనోధైర్యంతోఅన్నిరంగాల్లో రాణించాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో అండగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మరియు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సాయి గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారుఇద్దరు దివ్యాంగులకు ల్యాప్టాప్ లను, రాష్ట్ర, జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడల్లో మొదటి, రెండవ స్థానాల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని, కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.నాగర్ కర్నూలు జిల్లాలో 21,794 మంది వివిధ లోపాల దివ్యాంగులు ఉన్నారని, 12,777 మంది దివ్యాంగులకు ప్రభుత్వం నుండి 4016 రూపాయల పింఛన్ అందుతుందని తెలిపారు. దివ్యాంగులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను పరిష్కరిస్తామని, రాష్ట్రస్థాయి లో పరిష్కరించే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అసలైన దివ్యాంగులకు కాకుండా ఇతరులకు ఎవరికైనా సదరం సర్టిఫికెట్లు అందినట్లయితే వెరిఫికేషన్ చేయించి నిలుపుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లలో నాలుగు శాతం రిజర్వేషన్ నుండి ఐదు శాతం పెంపుదలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

దివ్యాంగుల రుణ మంజూరుకు సంబంధించి బ్యాంకర్లతో ఎమ్మెల్యేలు, ఎంపీ తో చర్చించి, అత్యధికంగా రుణాలు అందేలా కృషి చేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృత నిశ్చయంతో ఎల్లవేళలా పనిచేస్తుందని చెప్పారు.వైకల్యం అనేది శరీరానికేకానీ, సంకల్పానికి కాదని కలెక్టర్ అన్నారు. తాము ఎవరికీ తీసిపోమని నిరూపిస్తూ అన్ని రంగాల్లో ముందుకు పోతున్న దివ్యాంగులందరికీ ప్రపంచ దివ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు'అని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ..దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యాంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు, సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, అసెంబ్లీలో కూడా చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాను ఎల్లవేళలా పిలిస్తే పలుకుతానని, మీ అందరికీ అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు నాగర్ కర్నూల్ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసే లేఅవుట్లు యందు స్థలాలను కూడా దివ్యాంగులకు కేటాయించేలా కృషి చేస్తానన్నారు. పలువురు దివ్యాంగ నాయకులు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా 2009లో దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం 300 రూపాయలు నెలకు అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి 200 రూపాయలు అందించేదని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 300ల రూపాయలు అందిస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4016 రూపాయలు అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మరో రెండు వేల రూపాయలు పెంచాలని పలువురు దివ్యాంగులు డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలకు ఎమ్మెల్యే, కలెక్టర్ అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా డి డబ్ల్యుఓ రాజేశ్వరి, డిఆర్డిఏ అదనపు పీడీ లక్ష్మీనారాయణ, సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, రాష్ట్ర, జిల్లా స్థాయి దివ్యాంగ నాయకులు కందనూరు నిరంజన్, రాజశేఖర్, శ్రీశైలం, శంకర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలతో కలిసి కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట వై జంక్షన్ వద్ద మంగళవారం రోజు కేక్ కట్ చేసి ఆనందంతో బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.**



కూకట్పల్లి డిసెంబర్ 03,(నగర నిజం ప్రతినిధి నగేష్) :తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మంగళవారం మూసాపేట వై జంక్షన్ వద్ద కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. రమేష్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శ్రేణులకు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అక్కడ వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ,బీజేపీ టీఆర్ఎస్ నాయకులకు, వారి పాలనపై చాలెంజ్ చేశారు. వారు ఇచ్చిన హామీలపై అమలు చేయని హామీలపై ఎక్కడైనా ఎప్పుడైనా చర్చ కు సిద్ధమన్నారు. చార్జిషీట్ వేయాల్సివస్తే ముందుగా బిజెపి టీఆర్ఎస్ పార్టీల మీదే వేయాలన్నారు ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పులపాలు చేసిన చరిత్ర కెసిఆర్ ది అన్నారు రూ,53 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం భారతదేశంలోనే ఎక్కడా లేదన్నారు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి చూపిస్తుందన్నారు పేద ప్రజలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం శ్రీరంగం శేరి సతీష్ రెడ్డి , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , నాగిరెడ్డి , వేణు, లక్ష్మయ్య , డివిజన్ అధ్యక్షులు మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మందకృష్ణ మాదిగ ని వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి: ఎంఎస్ఎఫ్ కొమ్ము శేఖర్ మాదిగ పల్లెర్ల సుదాకర్ మాదిగ




ఉస్మానియా యూనివర్సిటీ డిసెంబర్ 3 (నగర నిజం) ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న వర్గీకరణ వ్యతిరేకులారా ఖబర్దార్ అని, తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగలు హెచ్చరించారు.ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఎం ఎస్ ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ..30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగ ని వర్గీకరణను వ్యతిరేకించే స్వార్ధపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగ ని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే స్వలాభం కోసం పరేడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారని అన్నారు. మందకృష్ణ మాదిగ మీద ఇలాగే అవాకులు చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ, సీనియర్ నాయకులు దుప్పెల్లి అనిల్ మాదిగ, సామ్రాట్ అజయ్ మాదిగ, విజయ్ మాదిగ, కొల హరీష్ మాదిగ, కూర్పటి ఆంజనేయులు మాదిగ, కనకపూడి మహేందర్ మాదిగ, వంశీ మాదిగ, ముచ్చర్ల శ్రీను మాదిగ, రమేష్ మాదిగ, ప్రణయ్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, శాల్మీయ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి చెత్తకి సంబందించిన టిప్పర్ బోల్తా

**గౌడవెల్లి ఓ.ఆర్.ఆర్ వద్ద ఘటన**





మేడ్చల్ డిసెంబర్ 03 (నగర నిజం) గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి ఔటర్ రింగ్ రోడ్ పైనుండి జిహెచ్ఎంసి కి సంబంధించిన చెత్తతో నిండి ఉన్న ట్రిప్పర్ దుండిగల్ దిక్కు నుండి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు వెళ్తుండగా బుధవారం రోజు అర్ధ రాత్రి 00:30 నిమిషాల సమయం లో బోల్తా పడి మంటలు చెలరేగడం తో టిప్పర్ పూర్తిగా దగ్ధం అయ్యింది టిప్పర్ లోపల డ్రైవర్ ఉన్నట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు సంఘటన స్థలానికి మేడ్చల్ లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ పోసులు జీడిమెట్ల అగ్నిమపాక సిబంది చేరుకొని మంటలను అదుపులోకి తీసుకున్నారు క్లూస్ టీం ఆధారాలు సేకరిస్తున్నారు క్రెన్ సహాయం తో వాహనని బయటకు తీయడానికి ఔటర్ రింగ్ రోడ్ సిబ్బంది ప్రయత్నం చేస్తున్నారు ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా గుత్తికొండ కిరన్. కు ఘనంగా సన్మానం




జవహర్ నగర్ నగర నిజం న్యూస్ డిసెంబర్ 3 రవీంద్ర భారతిలో మహిళా, శిశు, సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల, మరియు ట్రాన్స్ జెండర్స్ సహకార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్క , వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మెన్ ముత్తినేని వీరయ్య , ప్రిన్సిపాల్ సెక్రటరీ అనితా రామ చంద్రన్ , కమిషనర్ శైలజ , హాజరయ్యి వివిధ రంగాలలో నిష్ణాద్దులైన దివ్యాంగులను రాష్ట్ర ప్రభుత్వం అవార్డుతో సన్మానించి సత్కరించడం జరిగింది. వివిధ రకాల దివ్యాంగులకు వారికి కావలసిన పరికరాలను అందజేశారు ఈ సంధర్భంగా తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ ని ఉత్తమ సమాజ సేవకులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అవార్డు మంత్రి.చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో TVHSS వ్యవస్థాపక అధ్యక్షులు కాసం కిష్టయ్య, పూర్వపు అధ్యక్షులు బండ జగన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివ క్రిష్ణ, యాధాద్రి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పెద్దగొల్ల నాగరాజు, గౌని యాదగిరి, అన్న మహేష్, పాల్గొన్నారు,

# డిసెంబర్ 10 న చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనన్నీ జయపద్రం చెయ్యాలి



గట్టుప్పల (నగరనిజం):ప్రతినిది రమేష్బీ గట్టుప్పల మండల కేంద్రం లో చేనేత కార్మికుల సమావేశంలో డిసెంబర్ 10 న హైదరాబాద్ లో జరిగే చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనం జయపద్రం చేయ్యాలని చేనేత కార్మిక రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ కోరారు, వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల ఉపాధి సంక్షేమ అభివృద్ధి బోర్డు ఏర్పాటు చెయ్యాలని కోరారు,త్రిఫ్ట్ పథకం చేనేత మిత్ర పథకాలను కొనసాగించాలని చేనేత రుణాలను మాఫీ చేసి నిల్వ ఉన్న వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చెయ్యలాని కోరారు చేనేత సంఘలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, ఉపాధ్యక్షులు వర్కల చంద్రశేఖర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం, కుకూడాల అశోక్ ,చెరుపల్లి కృష్ణాయ్య, సురేపాల్లి మాణిక్యం, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి







- విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు దిశగా ఆలోచించాలి
- ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, మాజీ డీఆర్డీవో ఛైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి
- విద్యార్థులలో శాస్త్రీయ పరిశోధనలు పెంచేందుకు కృషి
- విద్యార్థులు సాంకేతిక రంగాలలో నైపుణ్యాన్ని పెంచుకోవాలి
- శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి
- శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ లో ఇన్స్పైర్ ఇండియా కార్యక్రమం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3 ( నగరనిజం ) : ప్రతి కొత్త ఆవిష్కరణలకు మూలం సృజనాత్మకత అని విద్యార్థులందరూ సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, మాజీ డీఆర్డిఓ ఛైర్మన్ రక్షణ మంత్రి యొక్క శాస్త్రీయ సలహాదారులు డాక్టర్ జి సతీష్ రెడ్డి అన్నారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ లో ఇన్స్పైర్ ఇండియా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, మాజీ డీఆర్డిఓ ఛైర్మన్, రక్షణ మంత్రి యొక్క శాస్త్రీయ సలహాదారులు డాక్టర్ జి. సతీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఆయన శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ జి. సతీష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు... ప్రతి కొత్త ఆవిష్కరణలకు మూలం సృజనాత్మకత అని, విద్యార్థులందరూ సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. జాతీయ నిర్మాణంలో భాగస్తులయ్యే విధంగా లక్ష్యాలను రూపొందించుకోవాలని కోరారు. విద్యార్థులు మానవాళికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించి భవిష్యత్తులో ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుకూలంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే అంశాలపై పరిశోధనలు చేసి సంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. చుట్టూ ఉన్న సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని నూతన ఆలోచనలతో పరిశోధనలు సాగించాలని సూచించారు. దేశాభివృద్ధిలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలన్నారు. వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. జాతీయ స్థాయిలో యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించే విధంగా అనేక మంది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడిందని తెలిపారు. అనంతరం ఇటువంటి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం స్కూల్ లో నూతన స్టెమ్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులలో శాస్త్రీయ పరిశోధనల వైపు ఆసక్తి కలిగించే విధంగా విద్యాబోధనకు కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే ఈ ఇన్స్పైర్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. సాంకేతిక రంగం అభివృద్ధికి అనుగుణంగా విద్యార్థులను అన్ని రంగాల్లో నైపుణ్యతను పెంపొందించే విధంగా స్కూల్ యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనను పెంపొందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఎస్సీ ఐఎస్ఆర్ఓ పబ్లిక్ ఔట్ రీచ్ డివిజన్ హెడ్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్, ఫినాక్ ప్లస్ సహ వ్యవస్థాపకులు, సీఈవో కొత్తపాటి ప్రభాకర్ రావు, డీఆర్డిఓ శాస్త్రవేత్త అసోసియేట్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కె.వీరబ్రహ్మం, శాస్త్రీయ వ్యోమగామి అభ్యర్థి జాహ్నవి దంగేటి, క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్ బ్రాంచ్ డెవలప్మెంట్ మేనేజర్ యశ్వంత్, కెఐవైఈ వ్యవస్థాపకులు, సీఈవో నరేష్ ఇండియన్, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ చింతల సంగమేశ్వర గుప్తా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనీష్ గుప్తా, ప్రిన్సిపాల్ విశ్వనాథ రెడ్డి, అకాడమిక్ అడ్వైజర్ ఫాతిమా షబ్నమ్, సీఎంఓ అరుణ్ కుమార్, పసుల శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా వల్లభాయ్ పటేల్ నగర్‌లో జెండా ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3,(నగర నిజం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా మంగళవారం చింతల్ డివిజన్ పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్ లో జెండా ఆవిష్కరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులకు బాల్ రెడ్డి. గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి. అనంతర వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో అందిస్తున్న రైతుభరోసా , గృహజ్యోతి పథకం, పేదప్రజలకు అండగా ఆరోగ్య శ్రీ పథకం 10లక్షలకు పెంచుతు పేద ప్రజలకు సహాయంగా నిలుస్తున్న రేవంత్ సర్కార్ అని తెలిపారు. కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.బ్రహ్మయ్య**
**యాచారం ప్రభుత్వ డాక్టర్ కు సీఐటీయూ వినతి**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3 ( నగరనిజం ) : ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం యాచారం మండల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కు ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందునాయక్ లు మాట్లాడుతూ... లెప్రసీస్ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లెప్రసీ చేసిన డబ్బులు ఆశ వర్కర్స్ కు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2023 లో సగం జిల్లాలకు 2024 మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఆశాలకు చేసిన లిప్రేసి సర్వే డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ చెల్లించలేదని అన్నారు. సంవత్సరాల లెబ్రేషన్ సర్వేకు సంబంధించినటువంటి డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఆశాలపై అధికారుల వేధింపులు అరికట్టాలన్నారు. ప్రతి నెల ఆశలకు 1వ తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఆశా కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.10 లక్షల రూపాయల వసతి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు ముక్తాబాయ్, స్వరూప, శోభ, అలివేలు, అస్మిత బేగం, లక్ష్మమ్మ, బలమని, గిరిజ, ప్రమీల, శోభారాణి, మమతా, జంగమ్మ, సువర్ణ, గౌన్స్యా, సైదమ్మ, యాదమ్మ, నరసమ్మ, లలిత, గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి పథకంలో భాగంగా స్ట్రీట్ వెండర్ చెక్కు, బ్యాంకులికేజ్ చెక్కును లబ్ధిదారులకు అందజేత

**ప్రజా పాలన విజయోత్సవాలలో పాల్గొన్న తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి**
**ముఖ్యఅతిథిగా పాల్గొన్న గజ్వేల్ మాజీ శాసనసభ్యులుతూముకుంట నర్సారెడ్డి.**



మెదక్ బ్యూరో/నగర నిజం తూప్రాన్ : పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం పురపాలక సంఘం పరిధిలో తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా గజ్వేల్ మాజీ శాసనసభ్యులుతూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ,ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యూటీ పార్లర్ ను ప్రారంభించడం జరిగింది.నంతరం పురపాలక సంఘ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదుపరి మున్సిపల్ కార్మికులకు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి మున్సిపల్ సిబ్బందికి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్ట్రీట్ వెండర్ చెక్కు , బ్యాంకులికేజ్ చెక్కును లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది, తదనంతరం మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్లు, ఉత్తమ సానిటేషన్ వర్కర్లకు సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా,పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా రామునిగారి శ్రీశైలం గౌడ్, జిన్న భగవాన్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, చింత రవీందర్ రెడ్డి బాణాపురం రాజు, జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, మామిడి వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, బజారు విశ్వరాజ్ మహేందర్ రెడ్డి, దీపక్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రఘువరన్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య.నాగరాజ్ గౌడ్ చిట్టిమిల అనిల్, ఎండి ఉమార్, దుర్గం నాగేష్, విక్టల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, అజార్ షారుక్ , సిద్ధిరాములు గౌడ్ లవ కుమార్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## పట్టుపడితే పని పూర్తయ్యేంతవరకు పట్టు వీడని విక్రమార్కుల్లాగా పని చేసేవాళ్లే విభిన్న ప్రతిభావంతులు

**కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ శాసనసభ్యులు కెపి.వివేకానంద్.**





కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3, ( నగర నిజం):ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కుత్బుల్లాపూర్, గాజులరామారం మున్సిపల్ సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ శాసనసభ్యులు కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విభిన్న ప్రతిభావంతులకు జ్ఞాపికలను అందజేశారు అనంతరం మదర్ తెరిసా వికలాంగుల వితంతువుల వయవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బీసు వెంకటేశం గౌడ్ కి జ్ఞాపికనుఅందజేసి శాలువాతో సత్కరించారు. వీరితోపాటు జంట సర్కిల్ మున్సిపల్ కమిషనర్లు తను చేసిన దివ్యాంగుల కోసం ఎల్లప్పుడూ ప్రజా సమస్యలు ముందుండే సేవలను గుర్తించి ప్రశంస పత్రం తన చేతికి అందజేసి ప్రపంచ విభిన్న ప్రతిభావంతులు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జంట మున్సిపల్ సర్కిళ్ల కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మరియు దివ్యాంగులు అంజయ్య గౌడ్ మల్లారెడ్డి జి నారాయణ డి శ్రవణ్ కుమార్ నరేందర్ రెడ్డి మంజుల భ్రమరాంబ డి జాను రాములు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా సమావేశం విజయవంతం చేయండి

**రాష్ట్ర గౌడజన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్**



మెదక్ బ్యూరో /నగర నిజం : తెలంగాణ రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా గౌడ సంఘం సర్వ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 6 వ తేదీ శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు కౌడిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సమావేశం కు గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలుకట్టే విజయ్ కుమార్ గౌడ్, ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని సంఘం బలోపేతం తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని మెదక్ జిల్లాలోని గౌడ సంఘం మిత్రులు పెద్దలు జిల్లా కమిటీ సభ్యులు అందరూ హాజరై పెద్ద ఎత్తున సమావేశాన్ని విజయవంతం చేయాలని దుర్గా గౌడ్ కోరారు.

## దివ్యాంగులకు వీల్ చైర్ అందజేసిన హెల్పింగ్ హార్డ్ సొసైటీ అధ్యక్షులు విజయ్ కుమార్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3, ( నగర నిజం): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ లో అశోక చక్ర వికలాంగుల సంక్షేమ సంఘం హెల్పింగ్ హార్డ్ సొసైటీ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంఐఎం రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు మమ్మద్ మతిన్ సహకారంతో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో. దివ్యాంగులైన ముగ్గురికి వీల్ చైర్లు ను అందజేశారు ప్రతి సంవత్సరం ఈ యొక్క దివ్యంగుల ఉత్సవాన్ని జరుపుతున్న హెల్పింగ్ హార్డ్ సొసైటీ విజయ్ కుమార్ కి అశోక చక్ర దివ్యాంగుల సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో. పాల్గొన్న అశోక చక్ర వికలాంగుల సంక్షేమ సంఘం ఆధక్షులు ఏసుబాబు మదర్ తెరిసా ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్. బాబురావు. అరుణ్కుమార్ శంకర్. శ్రీనివాస్ రెడ్డి. వరప్రసాద్. గోపాల్. విజయ రమా రేఖ లలిత తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కార్మికులను ఆప్యాయంగా పలకరించాలి

### మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్






మహేశ్వరం డిసెంబర్ 03 (నగరనిజం) :మున్సిపాలిటీ కార్మికులను ఆప్యాయంగా పలకరించాలని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంది అంటే దానికి ముఖ్య కారణం కార్మికులేనని వారు అన్నారు, కార్మికుల పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదగా మెలగాలన్నారు,తుక్కుగూడ మున్సిపాలిటీ కార్మికులతో కలిసి కమిషనర్ వాణి రెడ్డి చైర్ పర్సన్ బరిగెల హేమలత భోజనం చేశారు, అనంతరం ఉత్తమ సానిటేషన్ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు, కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, మహిళా సంఘాలకు కోటి రూపాయల చెక్కును పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చైర్ పర్సన్ భవానీ వెంకట్ రెడ్డి వార్డు కౌన్సిలర్ లు మేనేజర్ పర్వతాలు వెంకటేష్ జంగయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.?

# గ్రంథాలయానికి భాస్కర్ యాదవ్ కుర్చీలు ప్యాడ్స్ పుస్తకాలు అందజేత



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్ మండల కేంద్రంలో గ్రంథాలయానికి భాస్కర్ యాదవ్ కుర్చీలు ప్యాడ్స్ పుస్తకాలు డొనేట్ చేయడం జరిగిందిని మరియు గ్రంథాలయ కిటికీలకు గ్రిల్స్ ఫిట్ చేయించడం జరిగింది ఈ సందర్భంగా గ్రంథాలయ సభ్యులు భాస్కర్ యాదవ్ ని సన్మానించడం జరిగిందిఅని విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు భాస్కర్ యాదవ్ కి కృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు అలాగే పిఈటి గోవర్ధన్, కానిస్టేబుల్ సురేష్ ,గ్రామ యువకులు అజయ్ కుమార్ కోనేటి సురేష్ కుమార్ గణేష్ గౌడ్ కుమ్మరి బిక్షపతి చిన్న యాదవ్ సతీష్ యాదవ్ సాఫ్ట్ బాల్ ప్లేయర్స్ పాల్గొన్నారు.

# నేడు పరువు హత్యను ఖండిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3 ( నగరనిజం ) : పరువు హత్యను ఖండిస్తూ కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ సామెల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాయపోల్ గ్రామానికి చెందిన కొంగరి నాగమణి పరువు హత్యపై కేవీపీఎస్ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కులదురంకార అనే వంటి పొగరుతో తోడబుట్టిన అక్క అని మర్చిపోయి చివరికి పోలీస్ కానిస్టేబుల్ అనే విషయం కూడా మర్చిపోయి చంపడం దారుణమన్నారు. పథకం ప్రకారం వేటకొడవలితో నాగమణిని నరికి చంపిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరిగే కుల దూరంకార హత్యలను భవిష్యత్తులో ఉండాలంటే ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ప్రారంభించాలని అన్నారు. హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్ష పడేలా చేస్తే తప్ప ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయలేమని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాటీసు చట్టాలను అమలు చేయకపోతే ఈ ప్రాంతంలో ఇంకా అనేక హత్యలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కులాంతర వివాహాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. కావున ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ నాయకులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు ఆనంద్, గణేష్, విఘ్నేష్, రవి, చరణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ' శ్రీకాంతాచారి బలిదానం వెలకట్టలేనిది '

### బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్

### ఇబ్రహీంపట్నంలో ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ నాయకుడు కాసోజు శ్రీకాంతాచారి చేసిన ఆత్మ బలిదానం, త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతాచారి చేసిన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రధాన రహదారిపై అమరవీరుల స్థూపం వద్ద శ్రీకాంతాచారి యొక్క చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.రాజ్ కుమార్ మాట్లాడుతూ... శ్రీకాంతాచారి ఆత్మ బలిదానంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాడని, అతని త్యాగం తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని అన్నారు. శ్రీకాంతాచారి చేసిన బలిదానం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమం అగ్గి రగిలి పోరాటం ఉదృతమైందన్నారు. తెలంగాణ కోసం శ్రీకాంతాచారి ప్రాణత్యాగం, కేసిఆర్ దీక్షా తెలంగాణ వాదుల పోరాటాలు ఏకం కావాడం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. శ్రీకాంతాచారి పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శ్రీకాంతాచారి ఆశయాలను సాధించాలని అన్నారు. రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఆయన ఆత్మ త్యాగం బలిదానం చేశాడని అన్నారు. రాబోయే తరాలు శ్రీకాంతాచారి చేసిన త్యాగం గుర్తించుకోవాలన్నారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో నేటి యువత ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాలరావు, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు, ప్రచార కార్యదర్శి చింతకింది వీరేష్, నాయకులు కర్నే అరవింద్, కరుణాకర్, కానుగుల మహేష్, శేకర్, రవి, కిరణ్, సురేష్, శ్రవణ్, యుగెందర్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3 ( నగరనిజం ) : ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి మాసాబ్ చెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రజాపాలన విజయోత్సవ సంబురాలు జరుపుకోవడం హర్షణీయం అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్, టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, కమిషన్ అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేలరాలిన ఎర్రమందారం

### కామ్రేడ్ చెన్నకేశవరెడ్డి మృతి తీరని లోటు

### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్






ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3 ( నగరనిజం ) : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ చెన్నకేశవరెడ్డి మరణం పార్టీకి, పేద ప్రజలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఇబ్రహీంపట్నం దండుమైలారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ చెన్నకేశవరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. మంగళవారం సీపీఐ(ఎం) నాయకులు ఆయన భౌతికకాయానికి పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ... విజయవాడలో ఉంటూ సీపీఐ(ఎం) పార్టీలో చురుకైన పాత్ర పోషించి, తర్వాత క్రమంలో ఆయన దండుమైలారం గ్రామానికి వచ్చి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఒక మంచి సీనియర్ నాయకులు కామ్రేడ్ చెన్నకేశవరెడ్డిని కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆయన మృతి పార్టీకి, కుటుంబానికి, పేద ప్రజలకు అత్యంత తీరని లోటని పేర్కొన్నారు. ఆయన గ్రామంలోని పేదలకు ఎన్నో రకాల సేవలను అందించారని గుర్తు చేశారు. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఆయన పేదల కోసం కృషి చేశారని అన్నారు. గ్రామ ప్రజలకు తమ సేవలను అంకితం చేశారని తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎర్రజెండా నాయకత్వాన ఆయన చేసిన పోరాటం, కృషి, త్యాగం ఎనలేనిదని కొనియాడారు. కామ్రేడ్ చెన్నకేశవరెడ్డి ఆశయాలను సాధిస్తామని పేర్కొన్నారు. నేడు విజయవాడలోని తన స్వగ్రామంలో అంత్యక్రియలు జరగనున్నట్లు తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో దండుమైలారం మాజీ సర్పంచ్ రావణమోని మల్లీశ్వరి జంగయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా నాయకులు సీఎచ్.జంగయ్య, మండల నాయకులు పి. జగన్, నరసింహా, గణేష్, లింగస్వామి, దాసు, ఆనంగంటి నరసింహా, రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గణేష్, కాకి రమేష్, తింక యాదగిరి, విగ్నేష్, చరణ్, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులున్నారు.ద

# ప్రజలకు మరింత చేరువయ్యేందుకు విజయోత్సవాలు

### ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

### అర్బన్ డే కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

### ఘనంగా ఆదిభట్ల మున్సిపాలిటీలో ప్రజాపాలన విజయోత్సవాలు






ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3 ( నగరనిజం ) : ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటీలో అర్బన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళపల్లి చౌరస్తా నుండి మంగళపల్లి వరకు ర్యాలీగా బయలుదేరి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు మరింతగా చేరువ అయ్యేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల అవసరాలకు అనుగుణంగా 213 అంబులెన్సులను అందుబాటులో ఉంచారని తెలిపారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీని తీసుకువస్తే ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దాన్ని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ ఉచిత విద్యుత్, రూ.500 కే గ్యాస్ సిలిండర్, తదితర పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. త్వరలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రజలతా వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులు ముఖ్యమంత్రి సహాయనిధికీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాక్షలకు అనుగూణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్ కృష్ణరాజు, నాయకులు కొప్పు జంగయ్య, చెనమోని రమేష్, అశోక్ గౌడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

### మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు

### పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో ప్రజాపాలన విజయోత్సవాలు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3 ( నగరనిజం ) : రాష్ట్రంలోని పేదలకు సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలను నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జయశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నుండి జెసిబి షోరూమ్ వరకు రాలేదు నిర్వహించారు. అనంతరం చైర్పర్సన్ జయశ్రీ మాట్లాడుతూ... ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం 10 మహిళా పొదుపు సంఘాలకు 1 కోటి రూపాయలను పంపిణీ చేశారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించి, సేఫ్టీ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, బొర్ర అనురాధ సురేష్, జోర్క గీత శ్రీరాములు, పసుల రాజేందర్, సిద్దెంకి కృష్ణారెడ్డి, హరిశంకర్, అర్చన దామోదర్, కందాద అనుపమ, కమిషనర్ రవీందర్ రెడ్డి డిఈ శివానంద్, సుమంత్, మేనేజర్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

4 బుధవారం,డిసెంబర్,2024

# అక్కను హతమార్చిన తమ్ముడి అరెస్ట్

## పక్కా పథకం ప్రకారమే హత్య

## కులాంతర వివాహం, ఆస్థి తగాదాలే హత్యకు కారణం

## కానిస్టేబుల్ నాగమణి హత్య కేసులో నిందితుడి రిమాండ్

## వివరాలు వెల్లడించిన సీఐ బొల్లం సత్యనారాయణ



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3 ( నగరనిజం ) : మహిళా కానిస్టేబుల్ నాగమణిని ఆమె సొంత తమ్ముడే హతమార్చిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు కారణమైన పరమేశ్ ను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కులాంతర వివాహం చేసుకోవడంతో పాటు.. తనకు రావాల్సిన ఎకరం భూమిని అడిగినందుకు అక్కను హతమార్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.... నిందితుడు కొంగర పరమేశ్ కు ఇద్దరు అక్కలు హైమావతి, నాగమణి ఉన్నారు. పెద్దక్క హైమవతికి 2009లో పెండ్లయింది. ఆమె తన భర్తతో కలిసి తుర్కయంజాల్ లో నివాసం ఉంటుంది. పదేండ్ల కింద వీరి తల్లిదండ్రులు అనారోగ్యాలతో చనిపోగా అప్పటి నుంచి పరమేశ్, నాగమణి రాయపోల్లో ఉన్న మామ వద్ద ఉంటున్నారు. 2014లో చిన్నక్క నాగమణికి వివాహం జరిగింది. ఆ సమయంలో ఎకరం భూమిని కట్నంగా ఇచ్చారు. అనంతరం ఆమె భర్తతో విభేదాల కారణంగా విడిపోయింది. ఆ తర్వాత నాగమణి తన గ్రామానికి తిరిగొచ్చి తన సోదరుడితో కలిసి ఉంది. కొన్ని రోజులకు హయత్నగర్ లోని హాస్టల్లో చేరింది. 2020లో నాగమణి కానిస్టేబుల్ ఉద్యో గినికి ఎంపికై కుషాయిగూడ, హయత్నగర్ పోలీస్ స్టేషన్ లలో పనిచేసింది. ఆ తర్వాత విడాకులు దాఖలు చేసి కేసులో 2022లో డిగ్రీని పొందింది. రాయపోల్ గ్రామంలో ఉన్న సమయంలో నాగమణి అదే గ్రామానికి చెందిన బండారి శ్రీకాంత్ తో పరిచయం ఏర్పడి ప్రేమలో పడింది. విషయం తెలుసుకున్న ఆమె తమ్ముడు పరమేశ్, కుటుంబ సభ్యులు హెచ్చరించారు. కాగా ఆమె మొదటి వివాహం సమయంలో కట్నంగా ఇచ్చిన ఎకరం భూమి పరమేశ్ కు తిరిగిచ్చింది. అనంతరం నవంబర్ 10 యాదాద్రి లక్ష్మి నరసింహస్వామిగుట్టలో శ్రీకాంత్, నాగమణి పెండ్లి చేసుకున్నారు. ఇద్దరూ వనస్థలిపురంలోని సహారా ఎస్టేట్స్ లో అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. అలాగే నాగమణి తన ఎకరం భూమిని తిరిగి ఇవ్వాలని తమ్ముడు పరమేశ్ ను డిమాండ్ చేసింది. దీంతో కోపం పెంచుకున్న పరమేశ్ తన అక్క కులాంతర వివాహం చేసుకోవడంతో పాటు ఆస్తిలో వాటా అడగడంతో ఆమెను చంపాలని పక్కాగా పథకం వేశాడు. ఈనెల 1న ఆదివారం నాగమణి తన భర్త శ్రీకాంత్ కలిసి రాయపోల్ గ్రామానికి వచ్చింది. విషయం తెలుసుకున్న పరమేశ్ స్నేహితుడు అచ్చన శివ ( ఏ2 ) తో కలిసి రెక్కీ నిర్వహించాడు. నాగమణి సోమవారం ఉదయం స్కూటీపై విధులకు వెళ్తుండగా శివ పరమేశ్ కు ఫోన్ లో సమాచారమిచ్చాడు. ఆమెను వెంబడించిన పరమేశ్ రాయపోల్ సబ్ స్టేషన్ సమీపంలో స్కూటీని, కారుతో ఢీకొట్టాడు. నాగమణి కిందపడగా ఆమె మెడపై అప్పటికే సిద్ధం చేసుకున్న వేటకొడవలితో దాడి చేసి హతమార్చాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న సీఐ సత్యనారాయణ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. చుట్టూ ప్రక్కల నిందితుల కోసం చర్యలు చేపట్టారు. పోల్కంపల్లి జనహర్షలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతన్ని మంగళవారం డిమాండ్ కు తరలించారు.

# చిన్నపిల్లలు తినే కురుకురేలో రసాయన పదార్థాలు.. కురుకురే ప్యాకెట్ కంపెనీ సీజ్

## సన్నీ ఫుడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ యూనిట్ ను టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ





మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ %ా%. రోహిత్ రెడ్డి ,పి.స్వాతి, శ్రీషిక లతో కూడిన బృందంమెదక్ జిల్లాలోని మనోహరాబాద్ మండలంలోని కాలకల్ గ్రామం నందుగల సన్నీ ఫుడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ యూనిట్ ను టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ చేయగా పెద్దలు మరియు చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా తినే కురుకురే, చిప్స్ నమ్కిన్స్, చిరు తినుబండారాలు వంటి ఆహార పదార్థాల తయారీ కేంద్రంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.తనిఖీల్లో బయటపడ్డ ముఖ్యమైన ఉల్లంఘనలు:ఎఫ్ ఎస్ ఎస్ యాక్ట్ 2006 చట్టానికి అనుగుణంగా సరైన FSSAIలైసెన్స్ లేకుండా తయారీ మరియు స్టోరేజ్ మరియు విక్రయ యూనిట్ చట్టబద్ధమైన లైసెన్స్ లు లేకుండా ఆహార తయారీ చేపట్టడం మరియు ఇతర బ్రాండ్ తో రీ ప్యాకింగ్ చేయడం టమాటా మసాలా మ్యాగీ మసాలాలు అయినటువంటి ఎక్స్పైర్ ఫుడ్ ఆడిటివ్స్, మసాలాను మసాలాను చిప్స్,ఫ్రైయూమ్స్ నమ్కిన్స్ మరియు ఇతర ఆహార పదార్థాలలో కలిపి తయారు చేయడం లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం పలుమార్లు కాల్చిన వంట నూనెను మరలా ఉపయోగించడం అపరిశుభ్రత వాతావరణంలో చిప్స్ తయారు చేయడం వంటివి గుర్తించి సుమారు 2,13,250 రూపాయలు విలువగల పదార్థాలను తయారు చేసి మార్కెట్లో వివిధ ప్రాంతాలకు జిల్లాలకు సరఫరా సర్ చేయడానికి సిద్ధంగా ఉన్న ఈ హానికరమైన ఆహార పదార్థాలైనటువంటి చిప్స్ నంకీన్స్ సీజ్ చేయడం జరిగింది మరియు ఫుడ్ ఆడిటివ్స్ అయినటువంటి మసాలాపొడులను అక్కడికక్కడే ప్రజాఆరోగ్యం కొరకు ధ్వంసం చేయడం జరిగింది. సీజ్ చేసిన వాటినుండి పలు ఆహార నమూనాలను సేకరించి పరీక్ష కోసం ప్రయోగశాలకు పంపిస్తున్నామని అధికారులు తెలపడం జరిగింది. ఎఫ్ఎస్ఎస్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తున్నందుకుగాను వారికి నోటీసులు, ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా టాస్క్ ఫోర్స్ అధికారులు ఆహార నాణ్యత, మరియు ఆహార పరిరక్షణ మీద తీవ్ర హెచ్చరికలు చేశారు. కొందరు వ్యాపారులు ఆహార పదార్థాలను తయారుచేసి, విక్రయించే ఆహార పదార్థాలలో అధిక మోతాదులో రంగులు వినియోగించడం, మోతాదుకు మించిన ప్రిజర్వేటివ్స్, ప్రమాదకరమైనటువంటి అధిక మోతాదులో అజినోమోటో లాంటి టెస్టింగ్ సాల్ట్ లను అనారోగ్యకరమైన పరిసరాలలో ఆహార పధార్థాలు తయారు చేయడం, ప్రమాదకరమైన రంగులను ఉపయోగించడం, గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించడం, మిస్ బ్రాండింగ్ ఐటమ్స్ ని కొంతమంది అవగాహన లేక కొంతమంది అతి తక్కువ సమయంలో అధిక లాభార్జన కోసం ఆహారాన్ని కల్తీ చేయడం వంటి చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని ఇలాంటి కల్తీల పట్ల, నాణ్యతలేని ఆహారాల పట్ల ప్రజలందరినీ అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.ఇంకా ఆహార తయారీలో కీటకాలు, దుమ్ము, బూజు వంటి నాణ్యతా లోపాలున్న ముడి పదార్థాలను ఉపయోగించడం, వంట నూనెలను పదేపదే మరిగించడం వంటి చర్యలు అల్సర్, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల వ్యాప్తికి దారితీసే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో, ఆహారం విక్రయించే వ్యాపారులు ప్రజలకు సురక్షిత ఆహారం అందించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు నోటీసులు జారీ చేశారు. నిబంధనలు పాటించని, అనుమతులులేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు.ప్రజల ఆరోగ్యం రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది.

# రంగారెడ్డి డిస్టిక్ కలెక్టర్ నారాయణరెడ్డికి నందిగామ వెంకటేష్ వినతి పత్రం



**రంగారెడ్డి / నగరనిజం :**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీసులో బైండ్ల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వివిధ కుల సంఘ నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా కండువా కప్పి సన్మానించారు కలెక్టర్ గారికి ఆయన విన్నవిస్తూ నేను బైండ్ల కుల ఎస్సీ ఎస్టీ బీసీ కులాల కోసం ఎన్నో ఉద్యమాలు చేశానని ఎల్బీనగర్ బి ఎస్ పి పార్టీఎమ్మెల్యేగా పోటీ చేశానని దళిత రైతుల డొంకదారులను ఆక్రమణకు గురి చేశారని దీనిపై వెంటనే కలెక్టర్ గారు స్పందించి ఆర్డిఓ ఎంఆర్ఓ ద్వారా మాకు తక్షణమే సర్వే చేయించి న్యాయం చేయవలసిందిగా నందిగామ వెంకటేష్ కోరారు కలెక్టర్ గారు స్పందిస్తూ వారిపై చర్యలు తీసుకుంటామని మీకు తగిన న్యాయం చేస్తామని అన్నారు గ్రామం గునగల్ లో ప్రభుత్వ ఇళ్ల స్థలాలను సర్వేనెంబర్లు 557.558.613.584. స్థానిక చిన్న పెద్ద లీడర్లు అండదండలతో స్థానిక బచ్చురవి సర్వే నెంబర్ 613లో రెండు కోట్ల ఖరీదైన భూమిని కబ్జా చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులు తక్షణ సర్వే చేయించి ఇల్లు లేని నిరుపేదలు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.వెంటనే కబ్జా చేసినటువంటి వ్యక్తులపై కఠినమైన కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో చిలుమర్తి శేఖర్ రాష్ట్ర తెలంగాణ ఎన్నికల సంఘం అధ్యక్షులు. నాంపల్లి మల్లేష్ తెలంగాణ రాష్ట్ర రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు. చరణ్ అడవి గిరిజన కులస్తుల సంక్షేమ అధ్యక్షులు. నలుగురు కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్ అయ్యప్పస్వామి దేవాలయం ఆధ్వరంలో నిత్య అన్నదాన సమర్పణ

## మంగళవారం నాడు అన్నదాత ప్రభులు గుర్రం గోపాల్ రెడ్డి సులోచన జి.విక్రమ్ రెడ్డి సువిశాల రెడ్డి స్వప్న వెన్నల దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు



హయత్‌నగర్ /నగరనిజం : హయత్‌నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో నేతృత్వంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య అన్నదాన సమర్పణలో భాగంగా మంగళవారం నాడు అన్నదాత ప్రభులు గుర్రం గోపాల్ రెడ్డి –సులోచన ,జి.విక్రమ్ రెడ్డి ,సువిశాల రెడ్డి, స్వప్న, వెన్నల దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... అయ్యప్ప భక్తులకు ఈ అన్నదాన సమర్పణ చేయడానికి మాకు చాలా సంతోషంగా ఉందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కి ఇల్లు పట్టాలు ఇప్పియ్యగలరని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వినతి పత్రం



కొయ్యలగూడెం/నగరనిజం: తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు అమలు చేస్తున్న వివిధ పథకాల పై ప్రగతి మరియు అవగాహన సదస్సుకు విచ్చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలవడం జరిగింది కొయ్యలగూడెం గ్రామంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లకి ఇల్లు పట్టాలు ఇప్పియ్యగలరని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఏలే మురళి గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేశం కన్వీనర్ మాచర్ల సంతోష్ వనం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

NN NEWS
నగర నిజం

NN NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE